




## పదవ తరగతి పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

నేటి నుండి ప్రారంభం కానున్న పదవ తరగతి వార్షిక పరీక్షల ను అత్యంత పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్ట రేట్ వీసీ హాల్ నుండి విద్యా శాఖ అధికారులు, పరీక్షా కేం ద్రాల ఇన్-చార్జులు, ఉపాధ్యా యులతో ఆయన వీడియో కా న్ఫరెన్స్ నిర్వహించి పలు సూ చనలు జారీ చేశారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ, విద్యార్థులు ప రీక్షా కేంద్రానికి నిర్ణీత సమ యం కంటే ముందే చేరుకు నేలా చూసుకోవాలని సూచిం చారు. ప్రతి పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు ఇబ్బంది కలగ కుండా తాగునీరు, వెలుతు రు, ఫ్యాన్లు, బెంచీల వంటి క నీస వసతులు ఉండాలని అ ధికారులను ఆదేశించారు. కా పీయింగ్ వంటి అక్రమాలకు తావులేకుండా సిసి కెమెరాల నిఘా ఏర్పాటు చేయడం జరి గిందని, ఎండల తీవ్రత దృ ష్ట్యా ప్రతి కేంద్రంలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ప్రాథమిక చికిత్స కి ట్లు అందుబాటులో ఉంచాల ని వైద్య ఆరోగ్య శాఖ అధికా రులను, విద్యార్థులు సకా లంలో పరీక్షా కేంద్రాలకు చేరు కోవడానికి ఆర్టీసీ బస్సులను అదనంగా నడపాలని హాల్ టికెట్ చూపించిన విద్యార్థు లను ఉచితంగా అనుమతిం చాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు.పరీక్షల విధుల్లో ఉన్న ఉపాధ్యాయులు ఎట్టి ప రిస్థితుల్లోనూ పరీక్షా గదిలోకి సెల్ ఫోన్లు తీసుకురాకూడ దని, విధి నిర్వహణలో నిర్ల క్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీ సు కుంటామని హెచ్చరించా రు. విద్యార్థులు ఒత్తిడికి లో నుకాకుండా ప్రశాంత వాతావ రణంలో పరీక్ష రాసేలా ఉపా ధ్యాయులు ప్రోత్సహించాలని కోరారు. ఈ వీడియో కాన్ఫరె న్స్ లో పాల్గొన్న స్థానిక సంస్థ ల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, విద్య శాఖ అధికారులు, ఆ యా పాఠశాలల ప్రధానోపా ధ్యాయులు, తదితరులు పా ల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షలకు భద్రతా ఏర్పాట్లు పూర్తి

**పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ (144) అమలు**
**పరీక్ష సమయంలో జిరాక్స్ సెంటర్లు, ఇంటర్నెట్ షాపులు మూసివేత**
**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 13, (ప్రజా జ్యోతి)

జిల్లా వ్యాప్తంగా ఈ నెల 14వ తేదీ నుండి ఏప్రిల్ 16 వరకు జరగనున్న పదవ తరగతి వా ర్షిక పరీక్షలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేం దుకు జిల్లాలోని అన్ని పరీక్షా కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు పూర్తి చేసి నట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహా జన్ ఐపీఎస్ తెలిపారు. జిల్లా లో నిర్వహించబడుతున్న పదవ తరగతి పరీక్షలు ఎలాంటి అంతరాయం లేకుం డా సజావుగా జరిగేలా చర్య లు తీసుకుంటున్నామని తెలి పారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో గుంపులు గుంపు లుగా చేరకుండా ఉండేందుకు జిల్లాలోని అన్ని పరీక్షా కేంద్రా ల వద్ద సెక్షన్ 163 బీ ఎన్ ఎస్ ఎస్ (144 సెక్షన్) అమలు చేయనున్నట్లు ఎస్పీ తెలిపా రు. ఈ సందర్భంగా పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాం ఛనీయ సంఘటనలు జరగ కుండా ప్రత్యేక బందోబస్తు ఏ ర్పాట్లు చేసినట్లు తెలిపారు. పరీక్ష సమయంలో పరీక్ష కేం ద్రం పరిసరాలలో 200 మీటర్ల దూరం వరకు ఇంటర్నెట్ సెం టర్స్, జిరాక్స్ షాపులు, స్టేషన రీ దుకాణాలు మసివేయాల ని సూచించడం జరిగిందన్నా రు. పరీక్షకు సంభందించి ఎ లాంటి అసత్య ప్రచారాలు చేసిన నమ్మరాదని అన్నారు. తప్పడు ప్రచారాలు చేసే వ్యక్తులపై జిల్లా పోలీసు కేం ద్రం నుండి ప్రత్యేక నిఘా ఉం టుందని హెచ్చరించారు





## రాష్ట్రంలో గ్యాస్ సిలిండర్లకు కొరత లేదు

**రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి**

ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 13, (ప్రజా జ్యోతి)

రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు అవ సరమైన మేరకు గ్యాస్ సిలిం డర్లు అందుబాటులో ఉన్నా యని రాష్ట్ర పౌరసరఫరాల, నీటిపారుదల శాఖ మంత్రి ఉ త్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు. గ్యాస్ సరఫరా విషయంలో ఎలాంటి కొరత లేదని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవ స రం లేదని స్పష్టం చేశారు. శుక్ర వారం హైదరాబాద్ నుంచి రా ష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వ రరావు, ప్రభుత్వ ప్రధాన కార్య దర్శి రామకృష్ణారావు, తదిత ర ఉన్నతాధికారులతో కలిసి ఆయన జిల్లా కలె క్టర్లతో వీడి యో కాన్ఫరెన్స్ నిర్వహించా రు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా గ్యాస్ సిలిండర్ల స రాఫరా పరిస్థితి, రైతులకు సా గునీటి అందుబాటు, ఇతర అంశాలపై సమగ్రంగా సమీ క్షించారు.మంత్రి ఉత్తమ్ కు మార్ రెడ్డి మాట్లాడుతూ, రా ష్ట్రంలో ని అన్ని జిల్లాల్లో గ్యాస్ సిలిండర్ల సరఫరా సజావుగా కొనసాగుతోందన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచు కొని తగినంత స్టాక్ అందు బా టులో ఉంచామని, సరఫరా లో ఎలాంటి అంతరాయం ఉండదని తెలిపారు. గ్యాస్ సిలిండర్ల లభ్య తపై వ్యాప్తి చెందుతున్న అసత్య ప్రచారా లను ప్రజలు నమ్మవద్దని సూచించారు.

## జిల్లాలో గ్యాస్ సిలిండర్ల కొరత లేదు

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 13, (ప్రజా జ్యోతి):** ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జి ల్లా కలెక్టర్ రాజర్షి షా కలెక్ట రే ట్ విసి హాల్ నుండి నుంచి పాల్గొన్న అనంతరం అధికారు లతో మాట్లాడుతూ, జిల్లాలో రైతుల పంటలకు అవసరమై న సాగునీరు కూడా సమృద్ధి గా అందుబాటులో ఉందన్నా రు. రైతులకు ఎలాంటి ఇబ్బం దులు లేకుండా సాగునీరు అం దించేందుకు ప్ర భుత్వం అన్ని చ ర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఈ విషయంలో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశా రు. జిల్లాలో గృహ వినియోగ గ్యాస్ సిలిండర్ల సరఫరా నిరం తరాయంగా కొనసాగుతుంద ని, వినియోగదారులు ఎటు వంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. గ్యాస్ రీఫిల్లింగ్ గడువును 15 రోజుల నుండి 20 రోజులకు పెంచడం జరిగిందని, దీనివల్ల ఎటువంటి కొరత ఉండబోదని ఆయన స్పష్టం చేశారు. జిల్లా లో సిలిండర్ల స్టాక్ తగినంత ట్వధ్గా అందు బాటులో ఉందని కలెక్టర్ వివరించారు. ప్రజలు అనవసరంగా భయాందోళనతో గ్యాస్ ఏజెన్సీల వద్ద క్యూ కట్టవద్దని కోరారు. గ్యాస్ సరఫరాలో ఎలాంటి అంతరాయం కల గకుండా పౌర సరఫరాల శాఖ అధికారులు, గ్యాస్ కంపెనీ ప్రతినిధులతో నిరంతరం సమీక్షిస్తున్నట్లు తెలిపారు.

# తన వెంట ఉన్న కార్యకర్తలను ఎదగనివ్వని లీడర్లను నమ్మొద్దు

**ప్రజలు నాయకులు ఆ లీడర్ ను నమ్మితే చివరికి జీరో అవుతారు**

**- కాంగ్రెస్ నాయకులు నిట్టూరి జనార్ధన్**



**జైపూర్ మార్చి 13 ప్రజా జ్యోతి :** తన వెంట ఉండే కార్యకర్తలను ఎదగనివ్వకుండా అడ్డుకుంటున్న లీడర్లను నమ్మవద్దని జైపూర్ మండలంలోని పెగడపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు జనార్దన్ ఈ విషయంపై తీవ్ర విమర్శలు చేశారు.మండలంలో తన చుట్టూ కొంతమంది కార్యకర్తలను ఉంచుకుని వారిని పూర్తిగా తన ఆధీనంలోనే ఉంచాలని ప్రయత్నిస్తున్నాడని ఆయన ఆరోపించారు. కార్యకర్తలు ప్రజల్లో గుర్తింపు తెచ్చుకోవడం, రాజకీయంగా ఎదగడం మండల లీడర్లకి ఇష్టం లేదని అన్నారు.తనకు మాత్రం ఆస్తులు, అధికారాలు పెరగాలి కానీ తన వెంట నడిచే వారికి మాత్రం ఎలాంటి అవకాశాలు రావద్దనే ధోరణితో వ్యవహరిస్తున్నాడని విమర్శించారు. పార్టీ కోసం రాత్రింబవళ్లు కష్టపడే యువకులను ప్రోత్సహించాల్సింది పోయి వారిని వెనక్కి నెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. కార్యకర్తలు ఎదిగితే తమ ఆధిపత్యం తగ్గిపోతుందనే భావనతో కొందరు నాయకులు వారిని అణగదొక్కుతున్నారని తెలిపారు. అయితే ఈ పరిస్థితిని గుర్తించిన పలువురు యువకులు లీడర్లకి దూరంగా ఉంటేనే రాజకీయంగా ముందుకు వెళ్లగలమనే అభిప్రాయానికి వస్తున్నారని చెప్పారు. ఇలాంటి ధోరణి కొనసాగితే పార్టీకి నష్టం తప్పదని జనార్దన్ హెచ్చరించారు. పార్టీ బలోపేతానికి కార్యకర్తలే బలం అని, వారిని ప్రోత్సహించి ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత నాయకులపై ఉందని అన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పరిశుభ్రత కార్యక్రమాలు



**మంచిర్యాల, 13, మార్చి (ప్రజా జ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఎనిమిదో రోజు వివిధ పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలను నిర్వహించారు. మంచిర్యాలలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో గురుకుల సంస్థ సెక్రెటరీ ఆదేశాల మేరకు శుక్రవారం ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణం, తరగతి గదులు మరియు పరిసర ప్రాంతాలను శుభ్రం చేసి విద్యార్థులకు పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించేలా చర్యలు తీసుకున్నారు. అదేవిధంగా కళాశాల పరిసరాల్లో ఉన్న మురికి కాలువలను శుభ్రం చేసి, మురుగు నీరు సజావుగా బయటకు వెళ్లేలా చర్యలు చేపట్టారు. వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకుని భూగర్భ జలాల సంరక్షణ కోసం ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయడం, నీటి వనరులను సంరక్షించుకోవాల్సిన అవసరంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు కలిసి పాల్గొని పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, పర్యావరణాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఆంగ్ల భాష విభాగాధిపతి డాక్టర్ పత్తి సునీత ఆధ్వర్యంలో డాక్టర్ జి. సరిత, ఇతర అధ్యాపకులు, కళాశాల సిబ్బంది కలిసి విజయవంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణపై తమ బాధ్యతను చాటిచెప్పారు.

# విద్యాశాఖలో ఒంటిపూట బడులకు శ్రీకారం!

**మంచిర్యాలరూరల్ మార్చి13(ప్రజాజ్యోతి):** పెరుగుతున్న ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ఈ నెల16వ తేదీ నుంచి ఒంటిపూట బడులు నిర్వహించనున్నట్లు విద్యాశాఖ అధికారులు ప్రకటించారు.విద్యార్థులు వేసవి తాపానికి ఇబ్బంది పడకుండా ఉండేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.విద్యాశాఖ ఉత్తర్వుల ప్రకారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పాఠశాలలు నిర్వహించబడతాయి.ఈటైమింగ్స్ రాష్ట్రంలోని ప్రభుత్వ,ఎయిడెడ్,ప్రైవేటు పాఠశాలలన్నింటికీ తప్పనిసరిగా వర్తిస్తాయని అధికారులు స్పష్టం చేశారు.పాఠశాల యాజమాన్యాలు తప్పనిసరిగా ఈఆదేశాలను పాటించాలని సూచించారు. ఇటీవల రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతున్న నేపథ్యంలో విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు విద్యాశాఖ వర్గాలు తెలిపాయి.ముఖ్యంగా మధ్యాహ్నం వేళల్లో ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో చిన్నారులు అసౌకర్యానికి గురవుతున్నారని అధికారులు పేర్కొన్నారు.దీంతో విద్యార్థులు సురక్షితంగా ఉండేలా ఒంటిపూట తరతులు నిర్వహించాలని నిర్ణయించారు.ఈనేపథ్యంలో పాఠశాలల్లో విద్యార్థులకు తాగునీటి సదుపాయం, అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని కూడా విద్యాశాఖ అధికారులు సూచించారు. ఉపాధ్యాయులు కూడా విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని తెలిపారు. ఇక మంచిర్యాల జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు,ఎయిడెడ్ పాఠశాలలు కలిపి సుమారు 1 వెయ్యి యాభై 01పాఠశాలలు ఉన్నట్టు సమాచారం. జిల్లాలోని అన్ని పాఠశాలల్లో కూడా ఈ నెల 16 నుంచి ఒంటిపూట బడులు అమల్లోకి రానున్నాయి. జిల్లా విద్యాశాఖ అధికారులు పాఠశాల యాజమాన్యాలకు ఇప్పటికే సూచనలు జారీ చేశారు.వేసవి వేడి నుంచి విద్యార్థులను రక్షించడమే లక్ష్యంగా ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో విద్యార్థులు,తల్లిదండ్రుల నుంచి మంచి స్పందన ప్రభుత్వం పొందుతోంది.



# రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లీం సోదరీమణులకు రంజాన్ తోఫా పంపిణీ

**మంచిర్యాల, 13, మార్చి (ప్రజాజ్యోతి ):** రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని కీ.శే. కొక్కిరాల రఘుపతి రావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ముస్లీం సోదరీమణులకు రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమంను శుక్రవారం నిర్వహించారు. మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు మార్గదర్శ కత్వంలో హాజీపూర్ మండల కేంద్రంలోని హాజీపూర్ బస్టాండ్ వద్ద ఈ కార్యక్రమంను నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు ముస్లీం సోదరీమణులకు రంజాన్ తోఫాలను అందజేశారు. అనంతరం సురేఖ మాట్లాడుతూ, రంజాన్ పండుగ మానవత్వం, దాతృత్వం, సహనానికి ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. ముందుగా ముస్లీం సోదరీమణులకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.సమాజంలో అన్ని వర్గాల ప్రజలు సోదర భావంతో, ఐక్యతతో ముందుకు సాగాలని ఆమె ఆకాంక్షించారు. పండుగల సందర్భంగా పేద, బలహీన వర్గాల ప్రజలకు తోడ్పాటు అందించడం ఆనందదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, సర్పంచ్లు, ఉప సర్పంచ్లు, వార్డు సభ్యులు, మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# వేసవి తీవ్రతలో కార్మికులకు మౌలిక వసతులు కల్పించాలి

**సింగరేణి యాజమాన్యానికి తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం**

**మంచిర్యాల, 13,మార్చి ( ప్రజా జ్యోతి ):** సింగరేణి కోల్ బెల్ట్ ప్రాంతాల్లో రోజురోజుకూ అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న నేపథ్యంలో సింగరేణి యాజమాన్యం ఉద్యోగులు మరియు కాంట్రాక్ట్ కార్మికులకు తగిన మౌలిక వసతులు కల్పించాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాయకులు డిమాండ్ చేశారు. వేసవి తీవ్రతను దృష్టిలో పెట్టుకొని కార్మికులు పని చేసే ప్రాంతాల్లో మంచినీరు, మజ్జిగ, తప్పనిసరిగా వాటర్ బాటిల్స్ అందుబాటులో ఉంచాలని కోరారు. సింగరేణి వ్యాప్తంగా ఉన్న ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టులు (ఓసీలు) మరియు సీఎస్పీ కేంద్రాల్లో కార్మికులు విశ్రాంతి తీసుకునే విధంగా రెస్ట్ షెల్టర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. అదే విధంగా సింగరేణి సెక్యూరిటీ విభాగం ఎస్ అండ్ పీసీ సిబ్బందికి కూడా తగిన వసతులతో కూడిన షెల్టర్లు ఏర్పాటు చేయాలని అన్నారు. సింగరేణి పరిధిలోని డిస్పెన్సరీలు మరియు ఆస్పత్రులకు వచ్చే రోగులకు మానవీయ దృక్పథంతో మజ్జిగ అందించే ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే సీఎస్పీలు, ఓసీలు మరియు గనుల వద్ద వేసవి వేడి తగ్గించేందుకు వాటర్ స్ప్రే ఏర్పాటు చేయాలని యాజమాన్యాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి, శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షులు బండి రమేష్, కేంద్ర సంయుక్త కార్యదర్శి పానుగంటి సత్తయ్య, కేంద్ర చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పొగాకు రమేష్, కేంద్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ అన్వేష్ రెడ్డి, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు



# నేటి నుంచి పదో తరగతి పరీక్షలు: ఏర్పాట్లు పూర్తి

**దండేపల్లి,మార్చి13(ప్రజాజ్యోతి):** పదో తరగతి వార్షిక పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని మండల విద్యాధికారి (ఎంఈఓ ) మంత్రి రాజు తెలిపారు. నేటి నుంచి ప్రారంభం కానున్న ఈ పరీక్షల కోసం అధికారులు సర్వం సిద్ధం చేశారు.మండలంలోని రెండు ప్రధాన కేంద్రాల్లో విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. దండేపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల 154 మంది విద్యార్థులు.తెలంగాణ మోడల్ స్కూల్, లింగాపూర్ 200 మంది విద్యార్థులు. మొత్తం విద్యార్థులు.354 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ, విద్యార్థులు ఎటువంటి ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని



సూచించారు. ఈ కార్యక్రమంలో దండేపల్లి సెంటర్ చీఫ్ సూపరింటెండెంట్ రాజేశ్వరరావు, డిపార్ట్మెంటల్ ఆఫీసర్ దుంపల తిరుపతి,సిఆర్పి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలి

- **వేమనపల్లి వైద్యాధికారి డాక్టర్ అన్వేష్‌కు వినతి**
- **ఎన్‌హెచ్ఎం కాంట్రాక్ట్ & ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర డిప్యూటీ సెక్రటరీ దేవనబోయిన బాపు యాదవ్**

**మంచిర్యాల, 13 మార్చి (ప్రజా జ్యోతి):** ఎన్‌హెచ్ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు రావలసిన ఐదు నెలల పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని ఎన్‌హెచ్ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) రాష్ట్ర డిప్యూటీ సెక్రటరీ దేవనబోయిన బాపు యాదవ్ మంచిర్యాల జిల్లా వేమనపల్లి వైద్యాధికారి డాక్టర్ అన్వేష్‌ను కోరారు.వేమనపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆయన మాట్లాడుతూ, వేతనాలు నెలల తరబడి రావడం లేదని ఉద్యోగులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగులకు ప్రతి నెల 5వ తేదీ లోపు వేతనాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వేతనాలు ఆలస్యమవడంతో ఉద్యోగులు ఇంటి కిరాయి, కరెంట్ బిల్లులు, పాల బిల్లులు, పిల్లల విద్యా ఫీజులు, ఈఎంఐలు



చెల్లించలేని పరిస్థితిలో ఉన్నారని తెలిపారు. ప్రస్తుతం సెప్టెంబర్, అక్టోబర్, నవంబర్, డిసెంబర్ మరియు జనవరి నెలల వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ నెల 16వ తేదీ లోపు పెండింగ్ వేతనాలు చెల్లించకపోతే, 17వ తేదీ నుండి లంచ్ సమయంలో నల్ల రిబ్బన్లు ధరించి నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వేమనపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నర్సింగ్ ఆఫీసర్ శివరంజని కూడా పాల్గొన్నారు.

# మహిళా దినోత్సవ పురస్కారం అందుకున్న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కళాకారుడు బూడిది గోపాలకృష్ణ

- **కత్తి కాంతారావు స్మారక అవార్డు ఉత్సవంలో రాష్ట్రస్థాయి సన్మానం**

**మంచిర్యాల, 13,మార్చి ( ప్రజా జ్యోతి ):** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కళాకారుడు బూడిద గోపాలకృష్ణకు రాష్ట్రస్థాయిలో ఘన సన్మానం జరిగింది . కళా రంగం పట్ల విశిష్ట సేవలు అందించినందుకు గాను గుర్తించి సన్మానం చేశారు. 2025 నట కిరీటి పద్మశ్రీ కత్తి కాంతారావు స్మారక అవార్డు ప్రదాన ఉత్సవ కార్యక్రమం సందర్భంగా ప్రముఖ సినీ నటుడు డాక్టర్ పద్మశ్రీ రాజేంద్రప్రసాద్ సమక్షంలో విశిష్ట సేవలు అందించిన వ్యక్తులకు అవార్డులు ప్రదానం చేశారు. తెలంగాణ డైలీ ఫిలిం టెక్నికల్ అసోసియేషన్, భారత్ కల్చరల్ అకాడమీ ఆధ్వర్యంలో ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్ థియేటర్ లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన 12 మందిని సన్మానించారు. ఈ సందర్భంగా ప్రస్తుతం కొమురం భీం జిల్లా సాంస్కృతిక సమైక్య వర్కింగ్ ప్రెసిడెంట్ బూడిది గోపాలకృష్ణ కు ప్రత్యేక పురస్కారం ప్రదానం చేసి ఘనంగా సన్మానించారు. కొమురం భీం జిల్లాలో కూడా మహిళల అభివృద్ధి కోసం మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా డాక్టర్లు, నర్సులు, అంగన్వాడీ టీచర్లు, గ్రామ పంచాయతీ ఆశా వర్కర్లు, మహిళా సర్పంచ్‌లను సన్మానిస్తూ అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహించినందుకు ఆయనకు ఈ గౌరవం లభించింది. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు దండ నాయకుల సురేష్ కుమార్ (టీవీ రచయిత, దర్శక నిర్మాత), తెలంగాణ టెలివిజన్



అసోసియేషన్ ఫౌండర్ పురాణం సతీష్, మాజీ ఎమ్మెల్సీలు, టీవీ మరియు సినీ రంగానికి చెందిన నటులు, రచయితలు తదితరులు పాల్గొన్నారు. పురస్కారం అందుకున్న సందర్భంగా బూడిది గోపాలకృష్ణ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా స్నేహ కల్చరల్ ఆర్ట్స్ అండ్ సేవా సంస్థ ఆధ్వర్యంలో మహిళల సాధికారత, అవగాహన కోసం నిర్వహించిన కార్యక్రమాలకు గుర్తింపుగా ఈ అవార్డు రావడం ఆనందంగా ఉందన్నారు. తనకు ఈ గౌరవం దక్కడానికి సహకరించిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కళాకారులు,గోలేటి ప్రజలు, నాయకులు, ప్రభుత్వ సింగరేణి అధికారులు, కళాకారులు, కళాభిమానులు, ఉమ్మడి జిల్లాలోని సాంస్కృతిక కార్యకర్తలందరికీ ఆయన పేరుపేరునా కృతజ్ఞతలు అని తెలిపారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కళాకారులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, సంఘసేవకులు బూడిది గోపాలకృష్ణను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.



# మానవ హక్కుల పరిరక్షణకు కృషి

**దండేపల్లి,మార్చి13 (ప్రజాజ్యోతి) :** బాధితులకు అండగా ఉంటూ, మానవ హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎస్సార్ హ్యూమన్ రైట్స్ అండ్ యాంటీ కరప్షన్ అసోసియేషన్ ప్రతినిధులు పిలుపునిచ్చారు. బాపట్ల జిల్లా చీరాలలోని అంబేద్కర్ భవనంలో నిర్వహించిన అసోసియేషన్ సమావేశంలో హక్కుల పరిరక్షణ, అవినీతి నిర్మూలనపై చర్చాగోష్టి నిర్వహించారు.ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా నూతన కార్యవర్గాన్ని బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు సానం రవి, సల్మాన్ రాజు, తెలంగాణ రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు మంజుల ప్రకటించారు.ఈసందర్భంగా ప్రెసిడెంట్ కొండ ప్రవీణ్, వైస్ ప్రెసిడెంట్ కేతి శ్రీకాంత్, జనరల్ సెక్రటరీపవన్ కళ్యాణ్, కోఆర్డినేటర్ శశిధర్ రెడ్డి,మహిళా విభాగ కార్యదర్శి గడ్డం మానస ను నియమించినారు. తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించినందుకు నూతన సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తామని వారు పేర్కొన్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్షలు విజయవంతంగా ముగింపు

**మంచిర్యాలరూరల్ మార్చి13(ప్రజాజ్యోతి):** రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు శుక్రవారంతో విజయవంతంగా ముగిశాయి.కొన్ని రోజులుగా కొనసాగిన ఈ పరీక్షలను విద్యార్థులు చాకచక్యంగా,నిబద్ధతతో రాశారని విద్యాశాఖ అధికారులు తెలిపారు.పరీక్షలు పూర్తికావడంతో విద్యార్థులు కొంతకాలంగా ఉన్న ఒత్తిడికి ముగింపు పలికి ఊపిరి పీల్చుకున్నారు.పరీక్షల నిర్వహణలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు.ఎలాంటి అపోహలు,సమస్యలు తలెత్తకుండా అన్ని శాఖలతో సమన్వయం చేస్తూ పరీక్షలను సజావుగా నిర్వహించారు.పరీక్షా కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడంతో పాటు పర్యవేక్షణను బలోపేతం చేశారు.దీంతో పరీక్షల్లో మాస్ కాపియింగ్ ఇతర అసాకర్యాలకు తావు లేకుండా పరీక్షలు ప్రశాంత వాతావరణంలో సాగాయి.ఇక పరీక్షలు ముగిసిన వెంటనే సమాధాన పత్రాల మూల్యాంకన ప్రక్రియ ప్రారంభమైనట్లు సమాచారం.విద్యార్థుల సమాధానాలను నిష్పక్షపాతంగా పరిశీలిస్తూ ఫలితాలను త్వరగా ప్రకటించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.ఈసారి పరీక్షలు ఎలాంటి అంతరాయాలు లేకుండా విజయవంతంగా ముగియడం విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల్లో సంతృప్తిని కలిగించింది.ఇప్పుడు విద్యార్థులు తమ ఫలితాల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# దండేపల్లిలో రైతులకు పాడి పరిశ్రమపై శిక్షణ కార్యక్రమం

**దండేపల్లి, మార్చి 13(ప్రజాజ్యోతి):** దండేపల్లి మండల కేంద్రంలో పశువైద్య, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో, ఆత్మ సహకారంతో రైతులకు పాడి అభివృద్ధిపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పశువుల ఆరోగ్యం, యాజమాన్య పద్ధతులు,నాణ్యమైన, స్వచ్ఛమైన పాల ఉత్పత్తిపై రైతులకు అవగాహన కల్పించారు. పాడి పరిశ్రమ ద్వారా రైతులు ఆర్థికంగా ఎలా బలోపేతం కావచ్చో నిపుణులు వివరించారు.ఈ కార్యక్రమం మండల పశువైద్యాధికారి డాక్టర్ ధన్ రాజ్ పర్యవేక్షణలో జరిగింది. ఇందులో పశువైద్యాధికారిణి సుజాత, ఆత్మ బి.టి.ఎం సంధ్యారాణి, పశువైద్య శాఖ సిబ్బంది స్థానిక రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థులు విద్యతోపాటు అన్ని రంగాల్లో రాణించాలి.

**జన్నారం,మార్చ్13(ప్రజాజ్యోతి):** విద్యార్థులు విద్యతోపాటు సాంస్కృతిక కార్యక్రమాల్లో,క్రీడా రంగాల్లో రాణించాలని పొనకల్ సర్పంచ్ జక్కు సుష్మ భూమేష్ అన్నారు. జన్నారం మండలంలోని పొనకల్ మండల పరిషత్ ప్రైమరీ పాఠశాల యందు ఐదవ తరగతి విద్యార్థులకు నిర్వహించిన వీడ్కోలు సమావేశానికి పొనకల్ సర్పంచ్ జక్కు సుష్మ భూమేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.పాఠశాల విద్యార్థులు చేసిన నృత్యాలు,సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా సర్పంచ్ జక్కు సుష్మ భూమేష్ మాట్లాడుతూ కష్టపడి మంచిగా చదువుకోవాలని, క్రమశిక్షణ పెంపొందించుకోవాలని అన్నారు. ప్రైమరీ పాఠశాలలో ఎన్నడూ లేని విధంగా వీడ్కోలు సమావేశం నిర్వహించడం హర్షించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ కుమారి ఉపాధ్యాయులు జయమని, భాగ్యలక్ష్మి, ప్రవల్లిక, ఐ.ఇ.ఆర్.సి కోఆర్డినేటర్ నారాయణ, సిఆర్పి లు శేఖర్, దయాకర్, బుచ్చన్న, అజీజుద్దీన్, విజయ్ పాల్గొన్నారు.

**మురిమడుగు పాఠశాలకు సౌండ్ సిస్టం అందజేత**

జన్నారం మండలంలోని మురిమడుగు ఉన్నత పాఠశాలలో శుక్రవారం రోజున పదవ తరగతి విద్యార్థులకు




వీడ్కోలు సమావేశం నిర్వహించారు కష్టపడి చదివి పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు తంగడపల్లి అజయ్ కుమార్ విద్యార్థులకు సూచించారు. కార్యక్రమ సందర్భంగా రేణిగుంట ఫౌండేషన్ ఆధ్వర్యంలో రేణిగుంట కవిత పాఠశాలకు 25వేల రూపాయల సౌండ్ సిస్టంను విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యాదగిరి భారతి, ఉపసర్పంచ్ రాజశ్రీ, పాఠశాల చైర్మన్ పద్మ, కలమడుగు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కట్ట రాజమౌళి, ఉపాధ్యాయులు అనుముల రాజన్న, తిరుపతి, అంకుష్, సురేష్ కుమార్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# చెన్నూరు అభివృద్ధి దిశగా వేగంగా అడుగులు

- ప్రజా పాలనలో సంక్షేమం అభివృద్ధి పథకాలపై ప్రజలు ఆలోచించాలని విజ్ఞప్తి
- పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెన్న సూర్యనారాయణ

**మంచిర్యాల, 13, మార్చి (ప్రజా జ్యోతి):** మంచిర్యాల జిల్లా చెన్నూరు నియోజకవర్గంలో తెలంగాణ రాష్ట్ర కార్మిక, గనులు, జియాలజీ, ఫ్యాక్టరీలు, శిక్షణ, ఉపాధి శాఖల మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి నాయకత్వంలో అనేక సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా అమలవుతున్నాయని చెన్నూరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చెన్న సూర్యనారాయణ శుక్రవారం తెలిపారు. ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడిన తరువాత చెన్నూరు నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు దూసుకెళ్తుందని, ప్రభుత్వం అమలు చేస్తున్న గృహ జ్యోతి పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తూ, ఒక్కో కుటుంబానికి సుమారు 1000 నుంచి 1500 వరకు ఆర్థిక భారం తగ్గుతున్నదని తెలిపారు. అలాగే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం వల్ల కుటుంబాలకు ప్రయాణ వ్యయంపై గణనీయమైన ఉపశమనం లభిస్తున్నదన్నారు. ఒక కుటుంబంలో ఇద్దరు మహిళలు ప్రయాణిస్తే వారి ప్రయాణ ఖర్చు పూర్తిగా తగ్గిపోతుందని వివరించారు. రేషన్ కార్డు ఉన్న కుటుంబాలకు సన్నబియ్యం పథకం ద్వారా బియ్యం అందించడం వల్ల బయట మార్కెట్లో కొనుగోలు చేసే ఖర్చు తగ్గి కుటుంబానికి నెలకు సుమారు 1500 నుంచి 2 వేల వరకు ఆదా అవుతోందని,మహిళా సంఘాలకు బ్యాంకుల ద్వారా రుణాలు అందించడం వల్ల వారు స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించుకొని వ్యాపారాల్లో పెట్టుబడులు పెట్టి కుటుంబాల ఆర్థిక స్థితిని బలోపేతం చేసుకుంటున్నారు నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఏటీసీ శిక్షణ కేంద్రాలు ప్రారంభించి వివిధ రంగాల్లో నైపుణ్య శిక్షణ అందిస్తున్నారని తెలిపారు. దీని ద్వారా ప్రతిభావంతులైన యువకులు ఉన్నత స్థాయి సంస్థల్లో ఉద్యోగాలు పొందే అవకాశాలు



పెరుగు తున్నాయన్నారు. సింగరేణి అవుట్సోర్సింగ్ పనుల్లో 80 శాతం స్థానికులకు అవకాశం కల్పించే విధంగా ప్రభుత్వం జీవో జారీ చేయడం ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు మెరుగు పడతాయని తెలిపారు. అదేవిధంగా చెన్నూరు నియోజకవర్గంలోని ప్రతి మండలం, పట్టణం, వార్డుల్లో అవసరమైన చోట్ల సీసీ రోడ్లు, సీసీ డ్రైనేజీలు, హైమ్యాక్స్ లైట్లు, విద్యుత్ స్తంభాలు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి దాదాపు 50 నుంచి 100 కోట్ల వరకు నిధులతో శంకుస్థాపనలు జరిగాయని, కొన్ని పనులు పూర్తయ్యాయని, మరికొన్ని పనులు కొనసాగు తున్నాయని వివరించారు. ఈ నేపథ్యంలో చెన్నూరు నియోజకవర్గ ప్రజలు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను గమనించి ముందుకు రావాలని సూర్యనారాయణ విజ్ఞప్తి చేశారు.

# నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**జన్నారం,మార్చ్12(ప్రజాజ్యోతి):** జన్నారం మండలంలోని చింతగూడ గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని గురువారం రోజున ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జు పటేల్ మాట్లాడుతూ ప్రజలకు పాలనను చేరువ చేయడమే ప్రభుత్వ లక్ష్యమని,గ్రామాల అభివృద్ధికి తమ



ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఖానాపూర్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుతారి సుమలత వినయ్ గ్రామంలో ఉన్న పెండింగ్ సమస్యలను తాగునీరు మరియు రిక్వెస్ట్ బస్ స్టాప్ డ్రైనేజీ వసతుల అవసరాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఉమర్ షరీఫ్, పంచాయతీ కార్యదర్శి మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆదర్శ క్రీడా పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

**విద్యార్థులతో కలిసి అల్పాహారం చేసిన కలెక్టర్ హరిత**



**ఆసిఫాబాద్ టౌన్ మార్చ్ 12 ప్రజా జ్యోతి:** జిల్లా కేంద్రంలోని ఆదర్శ క్రీడా పాఠశాలను జిల్లా కలెక్టర్ కె. హరిత గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని వంటగది, స్టోర్‌రూమ్, పాఠశాల పరిసరాలను పరిశీలించి పరిశుభ్రతను కచ్చితంగా పాటించాలని సిబ్బందికి సూచించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలని ఆదేశించారు. వంటగదిలో తయారుచేసిన అల్పాహారాన్ని స్వయంగా పరిశీలించిన కలెక్టర్, ఆహారాన్ని రుచి చూసి నాణ్యతపై వివరాలు తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి అల్పాహారం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల ఆరోగ్యం, పోషకాహారం విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని పాఠశాల సిబ్బందికి సూచించారు. క్రీడా విద్యార్థులు ఆరోగ్యంగా ఉండేందుకు సమయానికి పౌష్టికాహారం అందించాల్సిన అవసరం ఉందని తెలిపారు. పాఠశాలలో పరిశుభ్రత, ఆహార నాణ్యత, విద్యార్థుల వసతి సదుపాయాలపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# పశువైద్య శాఖ ఆధ్వర్యంలో గాలి కుంటు నివారణ టీకాలు

**ఆసిఫాబాద్ టౌన్ మార్చ్ 12 ప్రజా జ్యోతి:** ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలంలోని తేజాపూర్ గ్రామపంచాయతీలో పశువైద్య మరియు పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ కార్యక్రమాన్ని మండల పశువైద్య అధికారి డాక్టర్ శరణ్య పర్యవేక్షించారు. డాక్టర్ శరణ్య మాట్లాడుతూ, పశువుల ఆరోగ్య రక్షణకు ఈ టీకా చాలా అవసరమని తెలిపారు. రైతులు తమ పశువులకు తప్పనిసరిగా టీకాలు వేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది గణపతి, రాజు, నరేష్, వినోద్, లలాజీ పాల్గొని పశువులకు టీకాలు వేశారు. అలాగే గ్రామస్తులు మనోహర్, సురేష్, బిక్కు, రవీందర్, శంకర్ తదితరులు హాజరయ్యారు.

# మహంకాళీ జాతర గోడప్రతుల ఆవిష్కరణ



మంచిర్యాలప్రతినిధి మార్చి13(ప్రజాజ్యోతి): ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలం ఇందిరానగర్ గ్రామంలో వెలసిన కనకదుర్గాదేవి స్వయంభూ మహంకాళీ దేవస్థానంలో నిర్వహించే మహంకాళీ జాతర మహోత్సవాలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలి రావాలని ఆలయ నిర్వాహకులు పిలుపునిచ్చారు. ఈసందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు దేవర వినోద్ స్వామి మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావును మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. ఈజాతరను చైత్ర పౌర్ణమి సందర్భంగా అమ్మవారి జన్మదినం వేడుకలుగా ఏప్రిల్ 2 మరియు 3 తేదీలలో ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ వర్గాలు తెలిపాయి. శతాబ్దాల చరిత్ర కలిగిన ఈ మహంకాళీ దేవస్థానం ప్రాంతీయ భక్తుల విశ్వాసానికి నిలయంగా నిలుస్తూ,ప్రతి సంవత్సరం జరిగే జాతరకు వేలాదిమంది భక్తులు హాజరవుతుంటారు. జాతర సందర్భంగా ప్రత్యేక పూజలు, హోమాలు, అభిషేకాలు, అలంకరణలు నిర్వహి ంచడంతో పాటు భక్తులకు అన్నదానం ఏర్పాటు చేయనున్నట్లు కమిటీ సభ్యులు వెల్లడించారు. ఈవేడుకల్లో పాల్గొనేందుకు సమీప గ్రామాలే కాకుండా దూర ప్రాంతాల నుంచి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో రావాలని నిర్వాహకులు కోరారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు చేతుల మీదుగా జాతర గోడపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం ఆలయ అభివృద్ధి, జాతర నిర్వహణకు కమిటీ చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. భక్తుల సహకారంతో ఈ జాతరను విజయవంతంగా నిర్వహించాలని ఆకాంక్షించారు. జాతర ఏర్పాట్లను ఇప్పటికే ప్రారంభించినట్లు నిర్వాహకులు తెలిపారు. భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించే విధంగా చర్యలు తీసుకుంట ున్నామని పేర్కొన్నారు. జాతర రోజుల్లో అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు,సాంప్రదాయ కార్యక్ర మాలు నిర్వహించి భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని కలిగించేలా ఏర్పాట్లు చేస్తున్నామని ఆలయ వర్గాలు వెల్లడించాయి. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు. ఈకార్యక్రమంలో బింగి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు






జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల, 13, మార్చి (ప్రజా జ్యోతి): విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని రాజీవ్ నగర్‌లో, నస్పూర్ మండల కేంద్రంలో ఉన్న కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలను శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా భోజనశాల, వంటశాల, అత్యవసర సామాగ్రి నిల్వలు, విద్యార్థుల హాజరు పట్టిక, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేయడానికి అనేక చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఇందులో భాగంగా అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు, విద్యుత్, త్రాగునీరు, విద్యార్థులువిద్యార్థినులకు వేరువేరుగా మూత్రశాలలు, ప్రహరీ గోడలు తదితర సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ఈ సంవత్సరం 3 శాతం పెరిగిందని, దీన్ని మరింత పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ఉపాధ్యాయులు విధుల పట్ల సమయపాలన పాటిస్తూ విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధన చేయాలని తెలిపారు. మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారం సకాలంలో పౌష్టికాహారం, శుద్ధమైన త్రాగునీరు అందిస్తూ విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అనంతరం మంచిర్యాల పట్టణంలోని పాత మంచిర్యాల ప్రాంతంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం అమలు తీరును మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్‌తో కలిసి పరిశీలించారు. కార్యక్రమం అమలుపై గ్రామపంచాయతీ సర్పంచ్‌లు, మున్సిపల్ కార్పొరేషన్/మున్సిపాలిటీ మేయర్లు, చైర్‌పర్సన్‌లు, డిప్యూటీ మేయర్లు, వైస్ చైర్‌పర్సన్‌లు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లకు శిక్షణ అందించినట్లు తెలిపారు. జూన్ 12 వరకు 99 రోజుల పాటు గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో కార్యాచరణ అమలు జరుగుతుందని తెలిపారు. మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలలో పారిశుధ్యం, ప్రభుత్వ కార్యాలయాల్లో పెండింగ్‌లో ఉన్న ఫైళ్ల క్లియరెన్స్ వంటి అంశాలపై ప్రత్యేక కార్యాచరణ చేపడుతున్నట్లు తెలిపారు. సామాజిక సమస్యల పరిష్కారంపై కూడా ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా 2, 3 వార్డుల్లో 34 రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజా ప్రతినిధులు ఈ కార్యక్రమాల్లో పాల్గొని ప్రజలను భాగస్వామ్యులను చేయాలని పిలుపునిచ్చారు. పారిశుధ్య నిర్వహణలో భాగంగా ప్రతి రోజు ప్రతి ఇంటి నుండి చెత్త సేకరణ నిరంతరాయంగా కొనసాగించాలని సూచించారు. అనంతరం మంచిర్యాల రాజస్వ మండల అధికారి కార్యాలయాన్ని సందర్శించి జిల్లాలో జాతీయ రహదారి విస్తరణ కార్యక్రమంలో భాగంగా చేపట్టిన భూసేకరణకు సంబంధించిన దరఖాస్తుల పరిష్కారం వివరాలను పరిశీలించారు. భారత జాతీయ రహదారుల సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన 63, 163జి రహదారి విస్తరణలో భాగంగా దేవులవాడ, మందమర్రి, తిమ్మాపూర్, కోటపల్లి ప్రాంతాలకు సంబంధించిన దరఖాస్తుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ జి అన్వేష్, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల అధికారులు, ఉపాధ్యాయులు, 14వ డివిజన్ కార్పొరేటర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## ఏకే ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

మంచిర్యాల, మార్చి 13 (ప్రజాజ్యోతి): వేసవి వేడిని దృష్టిలో ఉంచుకుని ప్రజలకు ఉపశమనం కలిగించేలా ఏకే ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించారు. మంచిర్యాల పట్టణంలోని హైటెక్ సిటీ వద్ద ఏ కే ఫౌండేషన్, లయన్స్ క్లబ్ మంచిర్యాల గోల్డెన్ జూబ్లీలు సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాయి. ఈ సందర్భంగా ఏ కే ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు, లయన్స్ క్లబ్ మంచిర్యాల గోల్డెన్ జూబ్లీ మొదటి ఉపాధ్యక్షురాలు లయన్ లతా జెట్టి, గిగా జిమ్ ప్రొపెరేటర్ జెట్టి నాగ మల్లేశ్వర్ రావు దంపతులు మాట్లాడుతూ, గత 20 సంవత్సరాలుగా వేసవి కాలంలో ప్రతిరోజూ సుమారు 500 మందికి చల్లని మజ్జిగ, చల్లని నీరు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. వేసవి కాలం ముగిసే వరకు ఈ సేవా కార్యక్రమాన్ని నిరంతరంగా కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ సీనియర్ అడ్వకేట్ లయన్ కర్రె లచ్చన్న, జోన్ చైర్‌పర్సన్ లయన్ మోదుంపురం వెంకటేశ్వర్, లయన్స్ క్లబ్ గోల్డెన్ జూబ్లీ అధ్యక్షులు డా. కె. కిరణ్ కుమార్, కార్యదర్శి లయన్ ఇరుకుల్ల శివప్రసాద్ గుప్తా, లయన్ కోడం ప్రభాకర్ తదితర లయన్ సభ్యులు, సర్పంచులు, మాజీ జడ్పీటీసీలు హాజరయ్యారు.

## కిష్టాపూర్‌లో పారిశుద్ధ్య పనులు వేగవంతం

జైపూర్, మార్చి 13 (ప్రజా జ్యోతి): జైపూర్ మండలంలోని కిష్టాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో శుక్రవారం స్థానిక సర్పంచ్ దుర్గం మహేష్ ఆధ్వర్యంలో పాలకవర్గ సభ్యులతో కలిసి పారిశుద్ధ్య పనులను వేగవంతం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని రోడ్లపై, నివాస గృహాల పరిసర ప్రాంతాల్లో పేరుకుపోయిన చెత్తను, నిరుపయోగంగా ఉన్న మట్టి కుప్పలను, బండలను, ముళ్ల పొదలను తొలగించామని తెలిపారు. అనంతరం గ్రామంలో ఫ్లోరినేషన్ నిర్వహించామన్నారు. పరిసరాల పరిశుభ్రత ప్రజలందరి బాధ్యత అని, ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల ఆవరణలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. తడి చెత్త, పొడి చెత్తలను వేర్వేరుగా డబ్బాల్లో వేయాలని గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మాయ శ్రీధర్, గ్రామ కార్యదర్శి ప్రశాంత్, వార్డు సభ్యులు, అంగన్వాడీ టీచర్లు, ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షలకు కట్టుదిట్టమైన భద్రత



రామకృష్ణాపూర్,మార్చి 13 (ప్రజా జ్యోతి): పదవ తరగతి వార్షిక పరీక్షల నేపథ్యంలో రామకృష్ణాపూర్ పట్టణంలోని పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ అమలు చేయనున్నట్లు ఎస్ఐ జె. శ్రీధర్ తెలిపారు. నేటి నుండి ఏప్రిల్ 16 వరకు తవక్కల్ హైస్కూల్,ఆల్ఫోన్సా కాన్వెంట్ హైస్కూల్ కేంద్రాల్లో ఉదయం తొమ్మిది గంటల ముప్పై నిమిషాల నుండి పన్నెండు గంటల ముప్పై నిమిషాల వరకు పరీక్షలు జరుగుతాయని తెలిపారు. పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల పరిసరాల్లో ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమికూడరాదని, సభలు, సమావేశాలు, ర్యాలీలు, ధర్నాలు నిషేధమని పేర్కొన్నారు. అలాగే పరీక్ష కేంద్రాల నుండి 500 మీటర్ల పరిధిలో ఉన్న జిరాక్స్ కేంద్రాలు ఉదయం ఆరు గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు మూసివేయాలని ఆదేశించారు.

# మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి

**పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**



**మంచిర్యాల, 13,మార్చి ( ప్రజా జ్యోతి ):** ప్రజాపాలనప్రగతి ప్రణాళిక కార్యక్రమాల్లో భాగంగా పిల్లల భద్రత, "మత్తు పదార్థాల వినియోగంఅనర్థాలు", సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాల నివారణపై పోలీసులు శుక్రవారం అవగాహన కల్పించారు. గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మి ఫంక్షన్ హాల్‌లో ప్రజాపాలనప్రగతి ప్రణాళిక కార్యక్రమాల్లో భాగంగా పిల్లల భద్రత, "మత్తు పదార్థాల వినియోగంఅనర్థాలు", సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి హాజరయ్యారు. ముందుగా గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి పోలీస్ కమిషనర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రజాపాలనప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డీసీపీ మాట్లాడుతూ, మత్తు పదార్థాలకు బానిసలైతే ఎవరి భవిష్యత్తైనా నాశనం అవుతుందని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థి దశ నుంచే లక్ష్యాలను ఏర్పరచుకుని వాటిని సాధించే దిశగా ప్రతి ఒక్కరూ కష్టపడి చదువుకోవాలని సూచించారు. యువత చేతుల్లోనే దేశ భవిష్యత్తు ఉందని, ప్రతి ఒక్కరూ మంచిగా చదువుకుని తమ ప్రాంతానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, విద్యార్థులు తమలో ఉన్న అపారమైన శక్తిని సరైన దిశలో వినియోగించుకోవాలని, యువతలో సహజంగా ఉన్న ఉత్సాహం, శక్తిని క్రీడలు, చదువు మరియు సమాజ అభివృద్ధి కోసం ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ వయసులో శారీరకంగా, మానసికంగా ఎక్కువ శక్తి ఉంటుందని, ఆ శక్తిని మత్తు పదార్థాల వైపు మళ్లిస్తే ముందుగా ఆరోగ్యం దెబ్బతింటుందని, తరువాత జీవితమే ప్రమాదంలో పడుతుందని హెచ్చరించారు. మత్తు పదార్థాల వినియోగాన్ని పూర్తిగా దూరం పెట్టాలని, ఎవరికైనా అలాంటి అలవాటు ఉన్నట్లు తెలిసితే ముందుగా వారిని మార్చే ప్రయత్నం చేయాలని, మార్పు రాకపోతే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. మత్తు పదార్థాల అక్రమ రవాణా, వినియోగంపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. మొబైల్ ఫోన్ ద్వారా ప్రపంచంతో అనుసంధానం సాధ్యమవుతున్నప్పటికీ, అదే సమయంలో సైబర్ నేరస్థులకు కూడా అవకాశం కలుగుతుందని చెప్పారు. అందువల్ల ప్రతి ఒక్కరూ తమ మొబైల్ ఫోన్‌ను బాధ్యతాయుతంగా ఉపయోగించు కోవాలని, అప్రమత్తంగా ఉంటేనే నేరాల నుంచి రక్షణ పొందగలమని సూచించారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాల గురించి పోలీస్ కళాబృందం పాటల ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న వారందరూ డ్రగ్స్ వినియోగంఅనర్థాలపై అవగాహన పెంపొందించుకోవాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, ప్రవచనకర్త ఎస్.పి. నాయక్ బంజారా, గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, రామగుండం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజేశ్వరరావు, గోదావరిఖని వన్‌టౌన్ ఎస్‌ఐలు రమేష్, అనూష, పోలీస్ సిబ్బంది మరియు సుమారు 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి




**మంచిర్యాల, 13, మార్చి (ప్రజాజ్యోతి):** ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం నేపథ్యంలో మ్యాపింగ్ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులకు సూచించారు. హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, కలెక్టర్లు, ఈఆర్‌ఓలు, ఏఈఆర్‌ఓలతో ప్రత్యేక సమగ్ర సవరణకు సంబంధించిన మ్యాపింగ్ ప్రక్రియపై శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బూత్ స్థాయి అధికారులకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తూ మ్యాపింగ్ ప్రక్రియ త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు ఇంటింటికి తిరిగి మ్యాపింగ్ చేపట్టాలని, వారికి సహాయంగా గ్రామ పాలన అధికారులు మరియు ఇతర సిబ్బందిని నియమించి ప్రక్రియ వేగవంతం చేయాలని సూచించారు.గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో చర్చించి వారి పార్టీ నుంచి బూత్ స్థాయి ఏజెంట్లను నియమించేలా అవగాహన కల్పించాల న్నారు. బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేస్తూ మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని, పర్యవేక్షకులు, ఏఈఆర్‌ఓలు వారికి సహకరించి ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ప్రక్రియ నిర్వహించాలని సూచించారు.అలాగే బూత్ స్థాయి అధికారుల వివరాలు ప్రజలకు తెలిసేలా ప్రచారం నిర్వహించాలని, పెండింగ్‌లో ఉన్న ఫారం6, 7, 8 దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలనిఆదేశించారు

**61.6 శాతం మ్యాపింగ్ పూర్తి : కలెక్టర్ కుమార్ దీపక్**

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇప్పటివరకు జిల్లాలో 61.6 శాతం మ్యాపింగ్ ప్రక్రియ పూర్తయిందని వెల్లడించారు. బూత్ స్థాయి అధికారులతో సమన్వయం చేసుకుంటూ మ్యాపింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించేలా పర్యవేక్షణ కొనసాగిస్తు న్నామని చెప్పారు. ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా డూప్లికేట్ ఓట్ల తొలగింపుకు ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటు న్నామని, రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఫారం6, 7, 8 ద్వారా అందిన దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, అధికారుల సమన్వయంతో ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రావు, ప్రత్యేక ఉపపాలనాధికారి చంద్రకళ, తహసీల్దార్లు, ఎన్నికల అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# ఏరియా పరిధిలో పదవీ విరమణ పొందిన ప్రతి ఉద్యోగికి టెర్మినల్ బెనిఫిట్స్ సకాలంలో అందాలి

**శ్రీరాంపూర్ ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్**

**మంచిర్యాల, 13, మార్చి (ప్రజా జ్యోతి):** మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియా పరిధిలో పదవీ విరమణ పొందిన ప్రతి ఉద్యోగికి టెర్మినల్ బెనిఫిట్స్ సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ సూచించారు.ఏరియా జీఎం కార్యాలయం లోని కాన్ఫరెన్స్ హాల్‌లో శ్రీరాంపూర్ ఏరియా పరిధిలోని అన్ని భూగర్భ గనులు, ఓపెన్‌కాస్ట్ గనుల మేనేజర్లు, సంక్షేమ అధికారులతో జీఎం మునిగంటి శ్రీనివాస్ అధ్యక్షతన సంక్షేమ విభాగంపై శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గనుల పరిధిలో పదవీ విరమణ పొందిన ఉద్యోగుల రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లింపుల పురోగతిని ఆయా సంక్షేమ అధికారులను అడిగి తెలుసుకున్నారు. కంపెనీ స్థాయిలో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఉద్యోగి, అతని కుటుంబ సభ్యుల వివరాల నమోదు ప్రక్రియను కూడా వీలైనంత త్వరగా పూర్తి చేయాలని జీఎం తెలిపారు. సంస్థ కోసం 3040 సంవత్సరాలు సేవలందించిన రిటైర్ కార్మికుల పట్ల సానుకూల దృక్పథంతో వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ఈ సమావేశంలో డీజీఎం (పర్సనల్) ఎస్. అనిల్ కుమార్, డీవై పీఎంలు రాజేష్, కిరణ్, సీనియర్ పీఓలు సురేందర్, మురళి, ప్రశాంత్, వివిధ గనుల మేనేజర్లు, అన్ని గనుల సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.

# సేవ్ సింగరేణి పోస్టర్ల విడుదల



**రామకృష్ణాపూర్,మార్చి 13 (ప్రజా జ్యోతి):** ఏఐటీయూసీ సెంట్రల్ సెక్రటరీ అక్బర్ అలీ ఆధ్వర్యంలో ఆర్‌కేపీ సీహెచ్‌పీలో "సేవ్ సింగరేణి" పోస్టర్‌తో పాటు ఏప్రిల్‌లో యూనియన్ తలపెట్టిన సమ్మెకు సంబంధించిన వాల్ పోస్టర్, కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా అక్బర్ అలీ మాట్లాడుతూ సింగరేణిలో రాజకీయ జోక్యం పెరిగిందని విమర్శించారు. సింగరేణికి రావాల్సిన రూ.50 వేల కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని, స్ట్రక్చర్ కమిటీ నిర్ణయాలను సర్క్యులర్ రూపంలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఖాళీ పోస్టులను ఇంటర్నల్ కార్మికులతో భర్తీ చేయాలని, కాంట్రాక్ట్ కార్మికులకు హైపవర్ వేతనాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఇప్పకాయల లింగయ్య, హరి రామకృష్ణ, వేణుగోపాల్ పాల్గొన్నారు.

**అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన**

**జన్నారం,మార్చ్13(ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల్లో భాగంగా శుక్రవారం రోజున జన్నారం మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మండల ఫైర్ అధికారి దేవసంది శ్రీనివాస్ ఆధ్వర్యంలో అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. వేసవికాలంలో అగ్ని ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, విద్యుత్ ప్రమాదాలు ఎల్పిజి గ్యాస్ ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఫైర్ అధికారి శ్రీనివాస్ రావు వివరించారు.ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది సతీష్, వినోద్,ప్రశాంత్, కళ్యాణ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాజాల శ్రీనివాస్, ఉపాధ్యాయులు శెట్టి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరాంపూర్ ఓపెన్ కాస్ట్‌లో పంప్ సెక్షన్ వర్క్‌షాప్ ప్రారంభం

**మంచిర్యాల, మార్చి 13 (ప్రజా జ్యోతి):** మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియా పరిధిలోని ఎస్ఆర్‌పీ ఓపెన్ కాస్ట్ లోని పంప్ సెక్షన్ కు సంబంధించిన పంపుల రిపేర్ పనుల కోసం సుమారు 9.5 లక్షల వ్యయంతో నిర్మించిన వర్క్ షాప్ భవనాన్ని శుక్రవారం ఉదయం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏరియా జనరల్ మేనేజర్ ఎం. శ్రీనివాస్ భవనాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జి. ఎం మాట్లాడుతూ, నూతనంగా నిర్మించిన పంప్ సెక్షన్ వర్క్ షాప్ షెడ్ ఉద్యోగులకు మరింత సౌకర్యవంతంగా ఉంటుందని తెలిపారు. ఆధునిక సదుపాయాలతో ఈ వర్క్ షాప్ ద్వారా పంపుల మెయింటెనెన్స్, రిపేర్ పనులు త్వరితగతిన నిర్వహించేందు కు అవకాశం కలుగుతుందన్నారు. దీని వల్ల గనిలో ఉత్పత్తి లక్ష్యాలను సాధించడంలో ఎంతో సహాయపడుతుందని తెలిపారు. అలాగే ఉద్యోగులు సమన్వయంతో పనిచేసి సేఫ్టీ నియమాలను పాటిస్తూ సమర్థవంతమైన ఉత్పత్తిని సాధించాలని సూచించారు. ఈ



కార్యక్రమంలో ప్రాజెక్టు ఆఫీసర్ సీహెచ్. వెంకటేశ్వర్లు, గుర్తింపు సంఘం ఏఐటీయూసీ బ్రాంచి కార్యదర్శి ఎస్కే భాజీ సైదా, డివై జనరల్ సెక్రటరీ కె. వీరభద్రయ్య, మేనేజర్ ఐ. శ్రీనివాస్, పీఈ ఎం. నాగరాజు, సేఫ్టీ ఆఫీసర్ జి. శ్రీధర్ రావు, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ ఓంకారి బాపు, పిట్ సెక్రటరీ ఎం. లచ్చన్న, జీఎం కమిటీ మెంబర్ ఆర్. చంద్ర మోహన్, గని అధికారులు, యూనియన్ నాయకులు, ఉద్యోగులు, కాంట్రాక్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులు విద్యతో పాటు అన్ని రంగాలలో రాణించాలి.

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**లక్షెట్టిపేట,మార్చ్13(ప్రజాజ్యోతి):** విద్యార్థులు విద్యతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడారంగంలో రాణించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని లక్షెట్టిపేట మండల కేంద్రంలో గల ఆర్.కె. పాఠశాలలో సాయంత్రం నిర్వహించిన వార్షికోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథి కొక్కిరాల సురేఖ తో కలిసి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలలో, క్రీడా రంగంలో రాణించాలని తెలిపారు. ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని పట్టుదలతో సాధించాలని, ఎంచుకున్న ప్రతి రంగంలో ప్రతిభ కనబరచాలని తెలిపారు. విద్య భవిష్యత్తుకు బలమైన పునాది అని, ఏ రంగంలోనైనా రాణించడానికి విద్య ఖచ్చితంగా అవసరమని, తెలిపారు. క్రమశిక్షణ, కృషి ఉంటే



విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకుంటారని, పాఠశాలలు విద్యార్థులలో ఉన్న ప్రతిభను వెలికితీసే వేదికలుగా నిలవాలని తెలిపారు. విద్యార్థులు గురువుల మార్గదర్శకత్వంలో లక్ష్యసాధన దిశగా ముందుకు సాగాలని సూచించారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను అతిథులు ఆసక్తిగా వీక్షించి అభినందించారు. ఈ కార్యక్రమంలో రాఘవేంద్ర విద్యాసంస్థల చైర్మన్ ఎర్రచంద్రశేఖర్, ఎర్ర మహేష్, ఎర్ర నరేష్, ఎర్ర సంపత్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జనకపూర్ బంక్ వద్ద పెట్రోల్ కోసం భారీ క్యూ లైన్లు

**పట్టణంలో పెట్రోల్ కొరత.. గంటల తరబడి వేచి చూస్తున్న ప్రజలు**

**పలు బంకుల్లో పెట్రోల్ నిల్వలు ఖాళీ.. ఒకే బంక్ వద్ద రద్దీ**

**ఆసిఫాబాద్‌లో పెట్రోల్ సమస్య.. ప్రజల ఆందోళన**

**ఆసిఫాబాద్ టౌన్ మార్చ్ 13 ప్రజా జ్యోతి :** ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో పెట్రోల్ కొరత తీవ్రంగా కనిపిస్తోంది. పట్టణంలోని కొన్ని పెట్రోల్ బంకుల్లో "నో స్టాక్" బోర్డులు కనిపించడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. పలు బంకుల్లో పెట్రోల్ నిల్వలు లేకపోవడంతో ప్రజలు ఇంధనం కోసం ఒక బంక్ నుంచి మరో బంక్‌కు తిరగాల్సిన పరిస్థితి ఏర్పడింది. పట్టణంలోని ఎక్కువ శాతం పెట్రోల్ బంకుల్లో ఇంధనం అందుబాటులో లేకపోవడంతో జనకపూర్ ప్రాంతంలోని ఒక పెట్రోల్ బంక్‌లో మాత్రమే పెట్రోల్ లభిస్తోంది. దీంతో అక్కడ భారీగా వాహనాల రద్దీ కనిపిస్తోంది. ద్విచక్ర వాహనాలు, కార్లు, ఆటోలు పెద్ద ఎత్తున క్యూ లైన్‌లో నిలబడి ఇంధనం కోసం వేచి చూస్తున్నాయి. కొంతమంది వాహనదారులు గంటల తరబడి క్యూలో నిలబడాల్సి వస్తోందని తెలిపారు. అత్యవసర పనుల కోసం వెళ్లాల్సిన వారు కూడా పెట్రోల్ కొరత కారణంగా ఇబ్బందులు పడుతున్నారు. కొందరు వాహనదారులు తమ వాహనాలను నెట్టుకుంటూ బంకుల వరకు తీసుకువస్తున్న దృశ్యాలు కూడా కనిపిస్తున్నాయి. పెట్రోల్ అందుబాటులో లేకపోవడంతో పట్టణంలో రవాణాపై కూడా ప్రభావం పడుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు. ఇంధన సరఫరా ఎందుకు నిలిచిపోయిందన్న విషయంపై స్పష్టత లేకపోవడంతో వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి పెట్రోల్ సరఫరాను సాధారణ స్థితికి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.






# ఎస్టిపిపి 800 మెగావాట్ల ప్లాంట్ నిర్మాణ పనులపై సమీక్ష

**జైపూర్, మార్చి 13: ప్రజా జ్యోతి:** జైపూర్ మండలంలోని సింగరేణి విద్యుత్ థర్మల్ పవర్ ప్లాంట్ ను సింగరేణి జి ఎం (సివిల్)డి. వెంకటేశ్వర్లు శుక్రవారం సందర్శించారు.నిర్మాణంలో ఉన్న 1x800 మెగావాట్ల ప్లాంట్ పనులను పరిశీలించారు. ఆయనతో పాటు ఎజిఎం (సివిల్) బి. నవీన్ కూడా పర్యటనలో పాల్గొన్నారు. వారికి ఎస్టిపిపి జీఎం ఎం. నరసింహారావు స్వాగతం పలికారు.ఈ సందర్భంగా 800 మెగావాట్ల ప్లాంట్‌కు సంబంధించిన వివిధ నిర్మాణ పనులు, ముఖ్యంగా కూలింగ్ టవర్స్ నిర్మాణ పురోగతిని జి ఎం (సివిల్) స్వయంగా పరిశీలించారు. పనుల ప్రస్తుత పరిస్థితులపై బిహెచ్ఈఎల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధు కిరణ్, పీఎంపీఎల్ మరియు కేపీసీ సంస్థల అధికారులు వివరాలు అందించారు. అలాగే ప్లాంట్ నిర్మాణ పురోగతిని ఎస్ఈ బానోతు రాము ప్లానింగ్ డయాగ్రామ్ ద్వారా వివరించారు. పనుల పురోగతిపై సంతృప్తి వ్యక్తం చేసిన జి ఎం (సివిల్) డి. వెంకటేశ్వర్లు, నిర్మాణ పనులను నాణ్యతతో పాటు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్టిపిపి జీఎం ఎం. నరసింహారావు, డీజీఎం (పర్సనల్) కిరణ్ బాబు, ఎస్ఈ (సివిల్) బి. రాము, ఎస్ఈ (సివిల్) పాత్రుడు, ఇతర సివిల్ అధికారులు, అలాగే బిహెచ్ఈఎల్, పీఎంపీఎల్, కేపీసీ సంస్థల అధికారులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయికి ఎంపికైన ధారావత్ ధనుష్



**జైపూర్ మార్చి 13 ప్రజా జ్యోతి :** సంగారెడ్డి జిల్లా ఎన్ 9 బ్యాడ్మింటన్ అకాడమీలో నిర్వహించిన 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర స్థాయి అండర్17 షటిల్ బ్యాడ్మింటన్ పోటీల్లో మంచిర్యాల జిల్లాకు చెందిన ధారావత్ ధనుష్ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు.ఇటీవల నిర్వహించిన సీఎం కప్2025 బ్యాడ్మింటన్ పోటీల్లో కూడా రెండు పతకాలు సాధించిన ధనుష్ వరుస విజయాలతో రాణిస్తున్నాడు. కాగా జాతీయ స్థాయి అండర్17 బ్యాడ్మింటన్ పోటీలు ఏప్రిల్ 16 నుంచి ఢిల్లీలో జరగనున్నాయి.

# ప్రజల సమస్యకు వెంటనే స్పందించిన కౌన్సిలర్ కార్తీక్

**మోటారు మరమ్మతుతో సందీప్ నగర్‌లో నీటి సమస్య పరిష్కారం**

**ఆసిఫాబాద్ టౌన్ మార్చ్ 13 ప్రజా జ్యోతి ::** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని 11వ వార్డు సందీప్ నగర్‌లో నెలకొన్న నీటి సమస్యకు పరిష్కారం లభించడంతో కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గత ఏడాది కాలంగా మోటారు రిపేర్‌లో ఉండటంతో కాలనీలో నీటి సరఫరా నిలిచిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ విషయాన్ని స్థానికులు కౌన్సిలర్ కార్తీక్ దృష్టికి తీసుకువెళ్లగా, ఆయన వెంటనే స్పందించి మోటారును మరమ్మతు చేయించారు. దీంతో చాలా కాలంగా ఎదుర్కొంటున్న నీటి సమస్యకు పరిష్కారం లభించడంతో కాలనీవాసులు కౌన్సిలర్ కార్తీక్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# ఈదులవాడ సర్పంచ్ సహా పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరిక

**కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన సుగుణక్క, అజ్మీర శ్యాం నాయక్**



**ఆసిఫాబాద్ టౌన్ మార్చ్ 13 ప్రజా జ్యోతి :** ఆసిఫాబాద్ మండలం ఈదులవాడ గ్రామ సర్పంచ్ చిలుకూరి కళ్యాణిసతీష్ దంపతులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారితో పాటు వార్డు సభ్యులు మిట్ట పద్మ,సత్యనారాయణ, మానస, శ్రవంతి అలాగే నాయకులు సాయి వంశీ, సతయ్య, రమేష్, రాజేందర్, సురేష్, వెంకటేష్, సంతోష్ తదితరులు కూడా పార్టీలో చేరారు. ఆసిఫాబాద్‌లోని డీసీసీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క, నియోజకవర్గం ఇంచార్జి అజ్మీర శ్యాం నాయక్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఇరుకుల మంగ వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రజల పక్షాన చేపడుతున్న కార్యక్రమాలకు ఆకర్షితులై ఇతర పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. పార్టీలో చేరిన నాయకులు కూడా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# గృహ అవసరాల కొరకు ఎల్పిజి గ్యాస్ కొరత లేదు. వినియోగదారులు ఎటువంటి భయాందోళనలు చెందాల్సిన అవసరం లేదు

**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ కె.హరిత**



**మార్చ్ 13, సిర్పూర్ (టి) నియోజకవర్గం.ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా లో గృహ అవసరాల కొరకు ఎల్పిజి గ్యాస్ కొరత లేదని వినియోగదారులు ఎటువంటి భయాందోళనలు చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ కె.హరిత ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వినియోగదారుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని జిల్లాలో నిల్వలను అందుబాటులో ఉంచినట్లు, ఎల్పిజి సిలిండర్లు పక్కదారి పట్టకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సరైన విధంగా సిలిండర్లు ఉపయోగించేటట్లు చూడడానికి ప్రత్యేక మానిటరింగ్ కమిటీ నియమించినట్లు తెలిపారు. ప్రజలు ఎవరు కూడా ముందస్తు బుకింగ్ లు అవసరం లేదని, వినియోగదారుల అవసరాలకు సరిపడా నిల్వలు ఉన్నట్లు తెలిపారు. బుకింగ్ లు నిలువలపై రోజువారి సమీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కృత్రిమ కొరత సృష్టించే వారిపై చర్యలు తీసుకుంటామని, అటువంటివి ఎక్కడైనా సంభవిస్తే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. దీని కోసం ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు ఇది జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ఆధ్వర్యంలో కొనసాగుతుందని 8500844365 నెంబర్ ను సంప్రదించాలని పేర్కొన్నారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చే వదంతులను నమ్మరాదని తెలిపారు.

# గ్యాస్ కృత్రిమ కొరత సృష్టించే వారిపై చర్యలు

**జిల్లా కలెక్టర్ కె.హరిత**

**కొమరం భీం జిల్లా ప్రతినిధి మార్చ్ 13 ప్రజా జ్యోతి :** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో గృహ అవసరాల కుఎల్పిజి గ్యాస్ కొరత లేదని వినియోగదారులు ఎటువంటి భయాందోళనలు చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ కె.హరిత ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వినియోగదారుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని జిల్లాలో నిల్వలను అందుబాటులో ఉంచినట్లు, ఎల్పిజి సిలిండర్లు పక్కదారి పట్టకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సరైన విధంగా సిలిండర్లు ఉపయోగించేటట్లు చూడడానికి ప్రత్యేక మానిటరింగ్ కమిటీ నియమించినట్లు తెలిపారు. ప్రజలు ఎవరు కూడా ముందస్తు బుకింగ్ లు అవసరం లేదని, వినియోగదారుల అవసరాలకు సరిపడా నిల్వలు ఉన్నట్లు తెలిపారు. బుకింగ్ లు నిలువలపై రోజువారి సమీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కృత్రిమ కొరత సృష్టించే వారిపై చర్యలు తీసుకుంటామని, అటువంటివి ఎక్కడైనా సంభవిస్తే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. దీని కోసం ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ఆధ్వర్యంలో కొనసాగుతుందని 8500844365 నెంబర్ ను సంప్రదించాలని పేర్కొన్నారు

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామంలో డ్రై డే నిర్వహణ

**కొమరం భీం జిల్లా ప్రజా జ్యోతి క్రైమ్ రిపోర్టర్ :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా వాంకిడి మండలంలోని బంబార గ్రామంలో డ్రై డే కార్యక్రమంను నిర్వహించారు.గ్రామంలో దోమల ద్వారా వ్యాపించే డెంగ్యూ,మలేరియా వంటి వ్యాధులను నివారించే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామంలోని వివిధ ప్రాంతాల్లో నిల్వ నీరు ఉండే ప్రదేశాలను గుర్తించి వాటిని వెంటనే ఖాళీ చేయించారు. ముఖ్యంగా ఇళ్ల చుట్టూ,డ్రైనేజీలు, పాత టైర్లు, గిన్నెలు, కూలర్లు, ట్యాంకులు వంటి చోట్ల నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామస్తులకు సూచించారు. దోమల ద్వారా వ్యాపించే వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, ఇంటి పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఎక్కడైనా నీరు నిల్వ ఉండకుండా చూడాలని గ్రామ ప్రజలకు వివరించారు.ప్రజల సహకారం ఉంటేనే గ్రామాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా ఉంచుకోవడం సాధ్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బెండెరే కృష్ణాజీ, ఉప సర్పంచ్ జాడే సంతోష్,ఫీల్డ్ అసిస్టెంట్ కనపర్తి రామకృష్ణ చారి పాల్గొని కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. గ్రామంలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ప్రజలందరూ సహకరించాలని కోరారు.



# ఆసిఫాబాద్ అభివృద్ధికి ప్రజల సహకారం అవసరం: మున్సిపల్ చైర్మన్ ఆకాష్

**ఆసిఫాబాద్ టౌన్ మార్చ్ 13 ప్రజా జ్యోతి :** పట్టణ అభివృద్ధి, ప్రజా ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా చేపట్టిన 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' కార్యక్రమం ఆసిఫాబాద్ పట్టణంలోని 9వ వార్డులో ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మెంగ్రే ఆకాష్, వైస్ చైర్మన్ ఎండీ అహ్మద్, కౌన్సిలర్ సలాం బిన్ అహ్మద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు వార్డులో చేపడుతున్న పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించడంతో పాటు స్థానిక ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడం తమ లక్ష్యమని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఆకాష్ మాట్లాడుతూ పట్టణ అభివృద్ధి, ప్రజల ఆరోగ్యం తమకు అత్యంత ప్రాధాన్యత అని తెలిపారు. అధికారుల ప్రయత్నాలతో మాత్రమే మార్పు సాధ్యం కాదని, ప్రజలు కూడా తమ బాధ్యతగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కోరారు. తడి చెత్త, పొడి చెత్తను వేరు చేయడం అలవాటు చేసుకోవాలని సూచించారు.

# ప్రభుత్వ భూముల కబ్జాలపై కఠిన చర్యలు తీసుకోవాలి: బిఆర్ఎస్ నాయకులు

**మంచిర్యాల, 13,మార్చి (ప్రజా జ్యోతి):** మంచిర్యాల జిల్లా కేంద్రంలోని మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు నివాసంలో శుక్రవారం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని మంచిర్యాల పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గాదె సత్యం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మంచిర్యాలలో ప్రభుత్వ భూములను ఎవరైనా కబ్జా చేయడానికి ప్రయత్నిస్తే బిఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ భూముల విషయంలో అధికారులు వెంటనే స్పందించి వాటిని రక్షించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రస్తుతం ప్రభుత్వ భూములు కబ్జాకు గురవుతున్న పరిస్థితిలో జిల్లా కలెక్టర్ మరియు మంచిర్యాల ఎమ్మెల్యే వెంటనే స్పందించి ప్రభుత్వ భూములను కబ్జాదారుల నుండి కాపాడాలని విజ్ఞప్తి చేశారు. అధికారులు తక్షణ చర్యలు తీసుకొని ప్రభుత్వ భూములను రక్షించకపోతే, మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ కోర్టును ఆశ్రయిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు గుమ్మడి శ్రీనివాస్, అబ్దుల్ సత్తార్, పెట్టం స్వరూపలక్ష్మణ్, మంచిర్యాల మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ అంకం నరేష్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పల్లె భూమేష్, మహిళా నాయకురాలు అత్తి సరోజ, మాజీ కౌన్సిలర్లు తోట తిరుపతి, ఎల్ల శంకర్, వంగ తిరుపతితో పాటు మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మరియు బిఆర్ఎస్ పార్టీ సభ్యులు పాల్గొన్నారు.



# ప్రశాంతంగా ముగిసిన ఇంటర్ పరీక్షలు

**నేటి నుంచి జరిగే పదవ తరగతి పరీక్షలకు పటిష్ట బందోబస్తు**

**పరీక్ష కేంద్రాల వద్ద నిషేధ ఆజ్ఞలుబి ఎన్ ఎస్ సెక్షన్ 163అమలు(పూర్వం 144)**

**జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల వెల్లడి**

**ఖానాపూర్ మార్చ్ 13 (ప్రజా జ్యోతి):** ఇటీవల ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షలు జిల్లాలో ప్రశాంతంగా శుక్రవారం ముగిసిపోయారని అయితే నేటి నుంచి ప్రారంభమయ్యే పదో తరగతి వార్షిక పరీక్షలను దృష్టిలో ఉంచుకుని జిల్లాలో పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిలఅన్నారు పరీక్షలు ప్రశాంతంగా, పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించేందుకు జిల్లా పోలీసు శాఖ తరఫున విస్తృత స్థాయిలో భద్రతా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. జిల్లాలోని మొత్తం 47పరీక్షా కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడంతో పాటు, పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో బి ఎన్ ఎస్ సెక్షన్ 163 (పూర్వం 144 సెక్షన్) అమలు చేయబడుతుందని తెలిపారు. పరీక్షా కేంద్రాల సమీపంలో ఉన్న జిరాక్స్ కేంద్రాలను తాత్కాలికంగా మూసివేయాలని ఆదేశించామని, చీటీలు పంపించడం, ప్రశ్నాపత్రాల లీకేజ్ వంటి సామాజిక వ్యతిరేక చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు ముందుగానే చేరుకుని ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఉంచడంతో పాటు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ప్రశ్నాపత్రాల రవాణా పరీక్ష అనంతరం సమాధాన పత్రాల భద్రత కోసం ప్రత్యేక పోలీసు ఎస్కార్ట్ ను ఏర్పాటు చేసినట్లు ఎస్పీ పేర్కొన్నారు. పరీక్షల ప్రారంభం నుంచి ముగింపు వరకు నిరంతర పోలీసు పెట్రోలింగ్ ఆధీనంలో నిర్వహించబడుతుందని తెలిపారు. విద్యార్థులు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయడానికి పోలీసు శాఖ పూర్తి సహకారం అందిస్తుందని, పరీక్షల సమయంలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రత్యేక బందోబస్తు కొనసాగుతుందని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, వివరించారు

## రిఫర్ చేసిన రోగుల చికిత్సల పురోగతి ని తరుచూ పర్యవే క్షించాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**హమాలీవాడ స్పెషలిస్ట్ మెడి కల్ క్యాంప్‌ను సందర్శించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎమ్మెల్యే పాయల్ శంకర్**

**ఆలాబాద్ బ్యూరో, మార్చి 13, (ప్రజా జ్యోతి):** రిఫర్ చేసిన రోగుల చికిత్సల పురోగతిని ఎప్పటికప్పుడు ప ర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా వైద్యులను ఆదేశిం చారు. శుక్రవారం పట్టణం లో ని హమాలీవాడ పట్టణ ప్రాథ మిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పా టు చేసిన స్పెషలిస్ట్ మెడికల్ క్యాంప్‌ను స్థానిక ఎమ్మెల్యే పాయల్ శంకర్ తో కలిసి ఆ యన సందర్శించారు. ఈ సందర్భంగా శిబిరంలో అందు తున్న వైద్య సేవలను వారు స్వయంగా పరిశీలించి, రోగు లతో మాట్లాడారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ, జిల్లాలో వైద్య సేవల ను మరింత బలోపేతం చేసేం దుకు ఖాళీగా ఉన్న వైద్యుల పోస్టులను పూర్తి స్థాయిలో భర్తీ చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే రిమ్స్ ఆసుపత్రిలో అత్యాధునిక వైద్య పరిక రా లను అందుబాటులోకి తీసు కువచ్చినట్లు వెల్లడించారు. హెచ్‌పీవీ టీకాలు మహిళల్లో ప్రాణాంతకమైన క్యాన్సర్‌ను అరికట్టేందుకు ప్రభుత్వం అం దిస్తున్న హెచ్‌పీవీ టీకాలను బాలికలు తప్పనిసరిగా వేసు కోవాలని సూచించారు. పాఠ శాల విద్యార్థినులకు టీకాలు అందించేందుకు రిమ్స్ వైద్య బృందాలు క్షేత్రస్థాయిలో పర్య టించి చర్యలు చేపడుతున్నా యని పేర్కొన్నారు. ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడు తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి పేద ప్రజలకు కార్పొ రేట్ స్థాయి వైద్య సేవలను రిమ్స్ ద్వారా అందిస్తున్నాయ ని



ఎమ్మెల్యే తెలిపారు. ప్రజ లు చిన్న చిన్న సమస్యలకు కూడా హైదరాబాద్, యావ త్మాల్ లేదా నాగ్‌పూర్ వంటి నగరాలకు వెళ్లి లక్షల రూపా యలు వృథా చేసుకోవద్దని కోరారు. రిమ్స్‌లోని అదునాత న వసతులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వైద్య రంగంలో ప్రజలకు ఎ లాంటి ఇబ్బందులు ఎదురైనా నేరుగా తన దృష్టికి లేదా అధి కారుల దృష్టికి తీసుకురావా లని, సమస్యల పరిష్కారానికి తక్షణమే కృషి చేస్తామని ఆ యన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బండారి అనూష డిఎం హెచ్ ఓ డాక్టర్ నరేందర్ రాథో డ్, డిప్యూటి డీఎంహెచ్ ఓ డాక్టర్ సాధన, డీఎంఓ శ్రీధర్, మున్సిపల్ కమిషనర్ జీ.రా జు, కౌన్సిలర్లు పద్మవర్ రాకే ష్, గంట జీవన్, మెస్రం విలా స్, తోకల నరేష్, ఇజ్జగిరి సం జయ్, కాలనీవాసులు, వైద్య సిబ్బంది, పాల్గొన్నారు.

## వార్డు సభ్యులకు గౌరవ వేతనం కోసం వినతిపత్రం సమర్పణ

**ఆసిఫాబాద్ టౌన్ మార్చ్ 13 ప్రజా జ్యోతి :** ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం వివిధ గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు తెలంగాణ పంచాయతీరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణ తరగులను విజయవంతంగా ముగించారు. కొత్తగా ఎన్నికైన వార్డు సభ్యులకు పరిపాలన, గ్రామాభివృద్ధి, ప్రభుత్వ పథకాలు, పంచాయతీ విధులు, నిధుల వినియోగంపై అవగాహన కల్పించడం ప్రధాన లక్ష్యంగా ఈ శిక్షణ ఏర్పాటు చేయబడింది. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్లు, వార్డు సభ్యులు శిక్షలో హాజరయ్యారు. డి.పి.ఓ ఆసిఫాబాద్ గారి ముఖ్యహాజరుతో, వార్డు సభ్యులకు గౌరవ వేతనం కల్పించాల్సిన అవసరాన్ని గుర్తిస్తూ వినతిపత్రం సమర్పించబడింది. శిక్షణ పూర్తి చేసిన వార్డు సభ్యులు



గ్రామాభివృద్ధి, ప్రజా సేవల విషయంలో మరింత సమర్థవంతంగా పనిచేయనని తెలిపారు. ఈ కార్యక్రమంలో దీపక్ ముండే, జాడి సంతోష్, లోబడే లావు కుమార్, దుర్గం భీం రావు మరియు ఇతర వార్డు సభ్యులు పాల్గొన్నారు.



## మహిళల అభివృద్ధి లక్ష్యంగా ఐద్వా కమిటీ ఏర్పాటు

**ఆసిఫాబాద్ టౌన్ మార్చ్ 13 ప్రజా జ్యోతి :** మండలంలోని ఉల్లిపిట్ట గ్రామంలో మహిళల అభివృద్ధి, హక్కుల పరిరక్షణ లక్ష్యంగా ఐద్వా (ఆల్ ఇండియా డెమోక్రాటిక్ ఉమెన్స్ అసోసియేషన్) ఆధ్వర్యంలో గ్రామ కమిటీని ఎన్నిక చేశారు. ఈ కార్యక్రమం ఐద్వా జిల్లా కార్యదర్శి దుర్గం అనిత, జిల్లా సహాయ కార్యదర్శి నంది పద్మ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల అభివృద్ధి, హక్కుల పరిరక్షణతో పాటు వారి సమస్యల పరిష్కారం కోసం ఐద్వా నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. మహిళలపై జరుగుతున్న అన్యాయాలు, సామాజికఆర్థిక సమస్యలు, ఉపాధి మరియు సంక్షేమ అంశాలపై సమావేశంలో విస్తృతంగా చర్చించినట్లు పేర్కొన్నారు. మహిళల సంక్షేమం కోసం ఐద్వా మరింత బలంగా పనిచేయాలని సభ్యులకు సూచించారు. సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకొని, భవిష్యత్తులో మహిళల సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహించాలని తీర్మానించారు. మహిళల అభివృద్ధి, సమాన హక్కులు మరియు సంక్షేమం కోసం ఐద్వా నిరంతరం కృషి చేస్తుందని నాయకులు పేర్కొన్నారు. నూతన కమిటీగా అధ్యక్షురాలిగా హేమలత, కార్యదర్శిగా ఒక్టా బాయి, కోశాధికారిగా అనిత, సహాయ కార్యదర్శిగా భాగ్యలక్ష్మి, ఉపాధ్యక్షులుగా నిరోష, శైలజ, లీలావతి ఎన్నికయ్యారు. కమిటీ సభ్యులుగా సుమిత్ర, కమల, మీనా, విజయలక్ష్మి, అనూష, భాగ్యలక్ష్మి, విశిషలను ఎన్నుకున్నారు.

## ఖిరిడి గ్రామంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**ఆసిఫాబాద్ టౌన్ మార్చ్ 13 ప్రజా జ్యోతి :** ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం ఖిరిడి గ్రామంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ అమృత, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గొడిసెల కార్తీక్, మాజీ ఎంపిటిసి వీణ బాయ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం 1908లో కార్మిక ఉద్యమం నుంచి ప్రారంభమై, ప్రస్తుతం ప్రపంచంలో 109 దేశాల్లో జరుపుకుంటున్నారు. కార్యక్రమంలో మహిళలు రాజకీయ, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో ముందుండాలని, హక్కుల కోసం పోరాటం జరపాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు రిజర్వేషన్లు, సమాన వేతనం, రక్షణ చట్టాలు అమలు చేయాల్సిన అవసరం గురించి అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. మహిళల ఘనతకు కేక్ కట్, శాలలతో సత్కారం చేశారు. డివైఎఫ్ఐ నేతలు, స్థానిక నాయకులు, అంగన్వాడి టీచర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# జిల్లాలో వంట గ్యాస్ కొరత ఏమాత్రం లేదు

**జిల్లా కలెక్టర్ రాజర్షిషా**



**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 13, (ప్రజా జ్యోతి):** జిల్లాలో వంట గ్యాస్ కొరత ఏ మాత్రం లేదని, సోషల్ మీడి యాలో తప్పుడు ప్రచారం చే సే వారిపై కఠిన చర్యలు తప్ప వని జిల్లా కలెక్టర్ రాజర్షి షా హెచ్చరించారు. శుక్రవారం సాయంత్రం జిల్లా కేంద్రంలోని విమల్ గ్యాస్ ఏజెన్సీనీ ఆయ న ఆకస్మికంగా తనిఖీ చేసి సిలిండర్ల స్టాక్ వివరాలు, ఆన్ లైన్ బుకింగ్, ఇతర అంశాలపై సమీక్షించి నిర్వాహకులకు పలు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మా ట్లాడుతూ సిలిండర్ల కొరతపై సోషల్ మీడియాలో వచ్చే వ దంతులను నమ్మవద్దని, జిల్లా లో మాత్రం ఎలాంటి కొరత లేదని వెల్లడించారు. ఆన్లైన్లో బుక్ చేసుకున్న వెంటనే విని యోగదారులకు సిలెండర్ ల ను అందజేసేలా చర్యలు చేప డుతున్నామన్నారు. బ్లాక్ మా ర్కెట్ చేస్తే కఠినచర్యలు తీసు కోవడం జరుగుతుందని హె చ్చరించారు. ఆన్ లైన్ ద్వారా బుక్ చేసుకున్న వారికి డోర్ డెలివరీ సదుపాయం ద్వారా అందించాలని స్పష్టమైన ఆదే శాలు జారీ ఏజెన్సీ ప్రతినిధు లకు ఇవ్వడం జరిగిందన్నా రు. ఎలాంటి కొరత లేకుండా పౌరసరఫరా, రెవెన్యూ పోలీస్ శాఖలతో కమిటీని ఏర్పాటు చేయడం జరుగుతుందనీ తెలిపారు. ప్రజలకు ఏమాత్రం ఇబ్బంది ఉన్నా 1800-425-1939 టోల్ ఫ్రీ నెంబర్ను సంప్రదించవచ్చని సూచించారు. ఈ తనిఖీలో అదనపు కలెక్టర్ రాజేశ్వర్, డీఎస్ఓ నందిని, తాహసిల్దార్ శ్రీనివాస్, ఎన్ఫోర్స్ మెంట్ డి.టి మహేష్, ఏజెన్సీ ప్రతినిధులు, ఇతర అధికారులు, వినియోగదారులు, తదితరులు పాల్గొన్నారు.



## నర్సరీని సందర్శించిన ఎంపీడీవో

**లక్ష్మణ చాంద, మార్చి 13 (ప్రజా జ్యోతి):** మండలంలోని బోరిగాం గ్రామపంచాయతీలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99వ కార్యచరణలో భాగంగా నర్సరీనీ శుక్రవారం రోజున ఎంపీడీవో రాధా రాథోడ్ సందర్శించారు. ఇట్టి నర్సరీలో నల్లేరు ఔషధ మొక్కలను నాటి మిగతా గ్రామపంచాయతీలకు కూడా పంపిణీ చేసినందుకు వన సేవక్ ముత్తవ్వను, మమత పంచాయతీ కార్యదర్శిని అభినందించి వారిని శాలువాతో సన్మానించారు. ఈ సంవత్సరం కూడా ప్రజలకు అవసరమయ్యే మొక్కలను మాత్రమే పెంచి మొక్కలను సంరక్షించాలని వన నిర్వాహకులకు సూచించారు.

## కల్వర్టు నిర్మాణానికి భూమి పూజ

**ఆదిలాబాద్ టౌన్, మార్చి 13 ( ప్రజా జ్యోతి ):** ఆదిలాబాద్ మండలంలోని చిట్యాల్‌బోరి గ్రామానికి వెళ్లే రోడ్డు మార్గంలోని వాగులపై 13 ఏడి 201 కల్వర్ట్ నిర్మాణాలకు గ్రామ సర్పంచ్ కుమ్ర లక్ష్మి- వసంత్ శుక్రవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ తమ గ్రామానికి వెళ్లే రోడ్డు మార్గంలో వాగులపై కల్వర్టులు లేక వర్ష కాలంలో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. వరద నీటితో వాగులు పొంగిన సమయంలో ఆసుపత్రికి వెళ్లే సమయంలో తీవ్ర ఇబ్బంది కల్గుతుందన్నారు.సకాలంలో వైద్య సేవలు అందక కొన్ని సందర్భాల్లో ప్రాణాలు సైతం గాలిలో కలిసిన సందర్భాలు ఉన్నాయన్నారు. ఎన్నో సంవత్సరాలకు కల్వర్టుల నిర్మాణం కోసం నిధులు మంజూరు కావడంతో రెండు చోట్ల రూ. 35 లక్షల వ్యయంతో కల్వర్టుల నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. వీటి నిర్మాణాలు పూర్తి అయితే తమకు రాకపోకలకు అంతరాయం ఉండదన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఉయిక అనిత ఖమ్ము, పటేల్ కుర్సేంగే మనోహర్, దేవరి తొడసం గంగారాం, మహజన్ ఉయిక రమేష్, వార్డు సభ్యులు ఉయిక లచ్చు, కుమ్రం భీం బాయి, కుర్సేంగే వనిత, హేరాకుమ్ర జంగుబాయి, కుర్సేంగే జరదేవి, హెచ్‌కే సీతారాం, ఫీల్డ్ అసిస్టెంట్ ఉయిక మారుతి, తదితరులు ఉన్నారు.



## ఆయిల్ ఫామ్ సాగుపై ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు

**మన తెలంగాణ మార్చ్ 13:** నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలం లోని రైతు వేదికలో ఆయిల్ ఫామ్ సాగుపై ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ నిర్మల్ జిల్లా ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. రైతులు ఆయిల్ ఫామ్ పంట సాగులో తీసుకోవాల్సిన మెలుకవలు నీటిపారుదల మరియు ఎరువుల యాజమాన్యం పురుగులు తెగుళ్ళ నివారణ మరియు వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి రైతులకు వివరించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ఉద్యాన శాస్త్రవేత్త డా . విద్య మరియు డివిజనల్ ఉద్యాన అధికారి డా. మౌనిక మరియు ఉద్యాన విస్తీర్ణ అధికారి దేవన్న, సారంగాపూర్ గ్రామ సర్పంచ్ కూనేరు భూమన్న, అడెల్లి సర్పంచ్ దండు సాయన్న ,నాగపూర్ గ్రామ సర్పంచ్ కైలాస్ ఆయిల్ పామ్ ఏరియా మేనేజర్ ప్రణీత్, క్లస్టర్ ఆఫీసర్స్ కృష్ణ రెడ్డి, చిన్నయ్య మరియు ఆయిల్ ఫామ్ రైతులు పాల్గొన్నారు అనంతరం క్షేత్ర సందర్శన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో నర్సరీ మొక్కల ఎంపిక నుండి గెలల కోత వరకు రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించడం జరిగింది.



## భారత జనాభాగణన సందర్భంగా సోమవారం జరిగే ప్రజావాణి రద్దు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ వెల్లడి



**ఖానాపూర్ మార్చు 13( ప్రజా జ్యోతి ):** భారత జనాభా గణన2025 సందర్భంగా జిల్లాలో జరిగే మార్చి 16 సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ అభిలాష అభినవ్ ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా జిల్లాలోని ప్రజలు గమనించి మెదులుకోవాలని అన్నారు భారత జనాభా గణన 25నిర్వహణకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం, హైదరాబాద్‌లోని జనాభా గణన సంచాలకుల కార్యాలయం ఆదేశాల మేరకు జిల్లాలో కీలక చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. జనాభా గణన ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు జిల్లాలోని తహసిల్దారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు (ఎంపీడీఓలు) కోసం ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ శిక్షణా కార్యక్రమం ఈ నెల 16 నుండి 18 తేదీ వరకు మూడు రోజులపాటు నిర్వహించబడుతుందని తెలిపారు. జనాభా గణనకు సంబంధించిన విధానాలు, సమాచార సేకరణ, పర్యవేక్షణ తదితర అంశాలపై అధికారులకు అవగాహన కల్పించనున్నట్లు చెప్పారు. ఈ శిక్షణా తరగతులలో సంబంధిత అధికారులందరూ తప్పనిసరిగా పాల్గొనాల్సి ఉన్నందున సోమవారం అనగా మార్చి 16న జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించాల్సిన 'ప్రజావాణి' కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లావాసులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కలెక్టర్ అభిలాష అభినవ్ కోరారు.

## కుమారి లో గ్రామసభ

**నేరడిగొండ మార్చి 13( ప్రజాజ్యోతి ):** మండలంలోని కుమారి గ్రామంలో శు క్రవారం గ్రామసభ నిర్వహించారు. గ్రామంలో గల పలు సమస్యలపై వార్డు సభ్యులు సర్పంచ్ అగ్గిమల్ల గోదావరి లస్మన్న , ఉప సర్పంచ్ ఆడెపు రవి , పంచాయతీ సెక్రెటరీ దత్తాత్రేయ దృష్టికి తీసుకువచ్చారు. గ్రామపంచాయతీలో గల జమ ఖర్చులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు కలిసి ప్రభుత్వ పాఠశాల జడ్పీహెచ్‌ఎస్ స్కూల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం సరి అయిన టైం కి పెడుతున్నారా, వంటలు రుచికరంగా ఉంటున్నాయా, పిల్లలు ఇష్టపడి తింటున్నారా, లేదా ఉపాధ్యాయులు సరిహైన టైం కి పాఠశాలకు వస్తున్నారా, విద్యార్థులకు అర్థమయ్యే రీతిగా చెబుతున్నారా, అని తెలుసుకొని భోజనాలను పరిశీలించారు. అనంతరం అంగన్వాడి కేంద్రానికి వెళ్లి రిజిస్టర్ను పరిశీలించి. రోజు ఎంతమంది పిల్లలు వస్తున్నారు. పిల్లలకి రోజుకు పోషకాహారాలు ఇస్తున్నారా, గుడ్లు ఇస్తున్నారా, పోషకాహారులతోపాటు కోడిగుడ్లు, ఉకుమ,ఇస్తున్నారా, గర్భిణీ స్త్రీలు ఎంతమంది ఉన్నారు. విద్యార్థులు ఎంతమంది ఉన్నారు. అని అడిగి రిజిస్టర్ను పరిశీలించారు. ఇందులో గ్రామ సర్పంచ్ అగ్గిమల్ల గోదావరి లస్మన్న, ఉప సర్పంచ్ ఆడేపు రవి, పంచాయతీ సెక్రెటరీ దత్త హరి, మాజీ సర్పంచ్ రాజు యాదవ్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ మందుల రమేష్, వార్డు సభ్యులు వి.సాయికిరణ్ యాదవ్, వి. సునీత, జాదవ్ ఆకాష్, జి సంతోష్, టి లలిత, ఎన్ రవి, బి. వనిత, ఏ. విజయలక్ష్మి, ఎం.సంబు, విజిఎస్ రాజేశ్వర్, కరోబార్ రాజు, తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.



## అయోడిన్ లోపంపై అవగాహన





**బోథ్, మార్చి 13 (ప్రజా జ్యోతి):** బోథ్ మండల కేంద్రంలోని సరస్వతి శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్ వారు అయోడిన్ అవగాహన కార్యక్రమంను నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ అయోడిన్ ,థైరాయిడ్ హార్మోన్ ను విడుదల చేయడంలో అవసరమని, ఆహారంలో అయోడిన్ లోపిస్తే గాయిటర్, హైపర్ థైరాయిడిజం వస్తాయని తెలియజేశారు. ఇవి వచ్చినవారు అలసట, అధిక బరువు ,చలిని తట్టుకోలేకపోవడం, పొడి చర్మం లక్షణాలు ఉంటాయని తెలియజేశారు. వీటిని నివారించాలంటే అయోడైజ్డ్ ఉప్పు, గుడ్లు, చేపలు ,పాలు మన ఆహారంలో తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐ జి డి సభ్యులు దీకొండ రమేష్, మనిషా, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొండ రాజేంద్ర గౌడ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# 27 ఏళ్లుగా పెన్షన్ సవరణ లేదుడ
# బొగ్గు పెన్షనర్లకు న్యాయం ఎప్పుడు?

**మంచిర్యాల13, మార్చి ( ప్రజా జ్యోతి ):** దేశవ్యాప్తంగా ఉన్న బొగ్గు రంగ పదవీ విరమణ చేసిన ఉద్యోగులు తమ పెన్షన్ల సవరణ కోసం మరోసారి ఆందోళనలకు సిద్ధమవుతున్నారు. పదవీ విరమణ చేసినప్పటి నుంచి పెన్షన్ మొత్తాన్ని సవరించకపోవడంతో చాలా మంది మాజీ బొగ్గు కార్మికులు ప్రస్తుతం నెలకు 10 వేల కంటే తక్కువ పెన్షన్తో జీవనం సాగిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్సీసీఎల్), కోల్ ఇండియా లిమిటెడ్ (సీఐఎల్) మరియు వాటి అనుబంధ సంస్థలలో పనిచేసి పదవీ విరమణ చేసిన ఉద్యోగులు 1998లో అమల్లోకి వచ్చిన కోల్ మైన్స్ పెన్షన్ స్కీమ్1998 ప్రకారం ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి పెన్షన్ సవరించాల్సి ఉన్నప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి సవరణ జరగలేదని ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా 1998, 2007, 2017 సంవత్సరాల్లో కోల్ ఎక్స్ గ్యుటివ్ లకు అమలు చేసిన వేతన సవరణలు కూడా పెన్షనర్లకు వర్తించలేదని తెలిపారు.

**లి ఐదు లక్షల మందికి పైగా పెన్షనర్ల ఆవేదన......!**

దేశవ్యాప్తంగా ఐదు లక్షల మందికి పైగా బొగ్గు పెన్షనర్లు ఉన్నారని, వీరిలో చాలామంది పెన్షన్ సవరణ కోసం ఎదురు చూస్తూ మరణించారని రిటైర్డ్ సింగరేణి ఉద్యోగి వేణు మాధవ్ తెలిపారు. 2024లో ప్రభుత్వం కనీస నెలవారీ పెన్షన్ను ఒక వెయ్యికి పెంచినప్పటికీ ద్రవ్యోల్బణం పెరుగుతున్న నేపథ్యంలో ఈ మొత్తం జీవన వ్యయాలకు సరిపోవడం లేదని పెన్షనర్లు అంటున్నారు. సింగరేణి, కోల్ ఇండియా సంస్థలు కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ పరిపాలనా నియంత్రణలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలు. అయితే ఇతర కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఏకీకృత పెన్షన్ విధానంలో పెన్షన్ సవరింపులు జరుగుతున్నప్పటికీ బొగ్గు పెన్షనర్లను విస్మరించారని వారు విమర్శిస్తున్నారు. గ్యాస్ అథారిటీ ఆఫ్ ఇండియా, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, భారత్ పెట్రోలియం వంటి ఇతర ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగుల పెన్షన్లు కూడా కాలానుగుణంగా పెరిగాయని వారు గుర్తుచేస్తున్నారు.

**లి "ప్రభుత్వం మా కోసం ఏమీ చేయడం లేదు"......!**

తెలంగాణలోని సింగరేణి సంస్థలో 33 సంవత్సరాలు పనిచేసి 2006లో చీఫ్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్గా పదవీ విరమణ చేసిన రాయన్న పి.బి. ప్రస్తుతం నెలకు 8 వేల 87 పెన్షన్ మాత్రమే పొందుతున్నారు. రెండు దశాబ్దాలుగా పెన్షన్లో ఎలాంటి మార్పు లేదని ఆయన వాపోయారు. "ఉద్యోగ కాలంలో బొగ్గు ధూళి మధ్య ప్రమాదకర పరిస్థితుల్లో పనిచేశాం. ఇప్పుడు వృద్ధాప్యంలో వైద్య ఖర్చులు కూడా తీర్చుకోలేని స్థితి ఉంది. అయినప్పటికీ ప్రభుత్వం మా జీవితాలను మెరుగుపరచడానికి చర్యలు తీసుకోవడం లేదు" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 2002లో సివిల్ ఆపరేషన్స్ జనరల్ మేనేజర్గా పదవీ విరమణ చేసిన రామచంద్ర రెడ్డి బి. కూడా ఇదే సమస్యను ప్రస్తావించారు. అప్పట్లో 23 వేల 600 బేసిక్ జీతం పొందిన ఆయనకు నెలకు 4 వేలు మాత్రమే పెన్షన్ లభిస్తోందని తెలిపారు. "ఇప్పటి పరిస్థితుల్లో ఈ 4 వేల తో రోజువారీ ఖర్చులు ఎలా నిర్వహించాలి?" అని ప్రశ్నించారు. రిటైర్డ్ సీఐఎల్ ఎగ్జిక్యూటివ్ ప్రబీర్ కుమార్ ముఖర్జీ కూడా నెలకు 9 వేల 977 మాత్రమే పెన్షన్ పొందుతున్నారు. 2007, 2017 వేతన సవరణల వల్ల కొత్త ఉద్యోగులకు మెరుగైన ప్రయోజనాలు లభించినప్పటికీ గత 27 సంవత్సరాలుగా తమ పెన్షన్లో ఎలాంటి మార్పు జరగలేదని ఆయన తెలిపారు.

**నిధుల కొరత ఉందని సిఎంపీఎఫ్ఓ వాదన....!!**

బొగ్గు రంగ ఉద్యోగుల పెన్షన్ నిర్వహణ బాధ్యత ఉన్న కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (సిఎంపీఎఫ్ఓ) నిధుల కొరత కారణంగా పెన్షన్ సవరణ చేయలేమని చెబుతోందని పెన్షనర్లు అంటున్నారు.






## ఇఫ్తార్ విందు లో పాల్గొన్న ఎమ్మెల్యే

**నేరడిగొండ మార్చి 13( ప్రజాజ్యోతి ):** నేరడిగొండ మండలంలోని వడుర్ గ్రామంలో మైనారిటీ సోదరులు నిర్వహించిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ వీరితో పాటు మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు మైనారిటీ సోదరులు మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, సర్పంచ్ ఆడేపు శ్రీకాంత్ గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## క్రికెట్ పోటీలను ప్రారంభించిన స్థానిక నాయకులు



**సారంగాపూర్, మర్చి 13,ప్రజా జ్యోతి :** సారంగాపూర్ మండల పరిధిలోని నాగపూర్ గ్రామపంచాయతీ,దేవి నగర్ తండాలో జాదవ్ ప్రకాష్ నాయక్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలను ప్రారంభించారు. మొదటి బహుమతి 30 వేలు రెండవ బహుమతి 15 వేలు ప్రకటించారు. గ్రామంలో ప్రీమియర్ లీగ్ పోటీలు స్థానిక నాయకులు హాజరై పోటీలో పాల్గొంటున్న యువకులకు జెర్సీలను అందజేశారు. పోటీల్లో యువకులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. స్థానిక నాయకులతో కలిసి మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ హాది పోటీలను ప్రారంభించారు. విద్యార్థులు, యువత క్రీడల్లో రాణించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జాదవ్ లలితా కైలాష్, అడెల్లి చైర్మన్ సింగం భోజ గౌడ్, డిసిసిబి డైరెక్టర్ ఐర నారాయణరెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొల్లోజి నర్సయ్య , సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు జాదవ్ దిలీప్,అడెల్లి సర్పంచ్ దండు సాయన్న, సారంగాపూర్ సర్పంచ్ కూనేరు భూమన్న, మాజీ ఎంపీపీ అట్ల మైపాల్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజ్ మహమ్మద్, దావుజి నాయక్, రోడ్డ మారుతి,జగదీశ్వర్, నారాయణరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన – ఆడే గజేందర్



**నేరడిగొండ మార్చి 13( ప్రజాజ్యోతి ):** మండలంలోని వడూర్ గ్రామానికి చెందిన చిలుకూరి నడిపెన్న భార్య, బోడిగే సుదర్శన్ తల్లి ఇటీవలే చనిపోయిన విషయం తెలుసుకున్న ఆడే గజేందర్ శుక్రవారం వారి ఇంటికెళ్ళి పరామర్శించి మృతికి గల కారణాలు అడిగి తెలుసుకొని ప్రగాఢ సానుభూతి తెలిపారు. (అనంతరం) మండలంలోని కుంటాల (కే ) గ్రామానికి చెందిన సాత్నాల తహసిల్దార్ రామారావు తండ్రి నేమ్యా నాయక్ ఇటీవలే చనిపోయిన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి పరామర్శించి వృత్తికి గల కారణాలను అడిగి తెలుసుకుని సానుభూతి తెలిపారు.ఆయన వెంట నాయకులు, నాయుడి రవి, ఆత్మ డైరెక్టర్ కుంట శంకర్, పాల శంకర్,రాములు, గదే ఉషన్న, గదే రవి,భోజన్న,అశోక్, రాములు,ప్రశాంత్, రాజేశ్వర్, ఇసాక్ తదితరులు ఉన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి పనులు వేగవంతం చేయాలి



జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ బ్యూరో,మార్చి 13, (ప్రజా జ్యోతి) :** ఇందిరమ్మ ఇళ్లు, భూభారతి పనులను వేగవంతం చేయా లనీ జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చే పట్టిన ఇందిరమ్మ ఇండ్లు, భూ భారతి పథకాల అమలుపై శు క్రవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సం బంధిత అధికారులతో ఆయ న సమీక్షా సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభు త్వం నిర్దేశించిన గడువులోగా లక్ష్యాలను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబంధించి ప్రక్రియ వేగవం తం చేసి ప్రారంభానికి సిద్ధం చే యాలని ఆదేశించారు. భూ భారతి కార్యక్రమం ద్వారా భూరికార్డుల క్రమబద్ధీకరణ పకడ్బందీగా నిర్వహించాలని, ధరణి పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు. మండల ప్రత్యేక అధికారులు ఎప్పటికప్పుడు సందర్శిం చిపనులను పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ఆర్డీఓ స్రవంతి, మండలాల ప్రత్యేక అధికారులు, తహసీ ల్దార్లు. ఎంపిడిఓలు, ఇతర అధికారులు, సిబ్బంది,పాల్గొన్నారు.

## సెక్యూరిటీ గార్డ్ పై దాడి ఘట నలో ఇద్దరిపై కేసు

### గురువారం ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో వసుంధర షాపింగ్ మాల్ వద్ద ఘటన

**ఆదిలాబాద్ బ్యూరో, (ప్రజా జ్యోతి):** క్రాంతి నగర్ కు చెందిన షేక్ సమీర్, సాబిల్ లు గురు వా రం మధ్యాహ్నం ఒంటిగంట ప్రాంతంలో ఆదిలాబాద్ ఒకట వ పట్టణ పోలీస్ స్టేషన్ పరి ధిలోని స్థానిక సినిమారోడ్డు లో గల వసుంధర షాపింగ్ మాల్ వద్ద వారి సెక్యూరిటీ గార్డ్ పై వాహనం పార్కింగ్ విషయంలో గొడవ జరగగా సెక్యూరిటీ గార్డుపై దాడి చేసి న ఆదిలాబాద్ పట్టణ క్రాంతి నగర్ కి చెందిన షేక్ సమీర్, సాబిల్ లపై ఆదిలాబాద్ ఒక టో పట్టణ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయడం జరిగింది అని తెలిపారు. ఫిర్యాదు దా రుడు బాధితుడు రాథోడ్ రవి వసుంధర షాపింగ్ మాల్ లో సెక్యూరిటీ గార్డ్ గా విధులు ని ర్వహిస్తున్నారు. బాధితునిపై విచక్షణ లేకుండా దాడికి పా ల్పడిన ఇద్దరి పై ఒకటవ పట్ట ణ పోలీస్ స్టేషన్లో కేసు నమో దు చేసి వారి వాహనాన్ని స్వా ధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. రౌడీయిజం చేస్తూ, బెదిరింపులకు పాల్పడుతూ పట్టణంలో ప్రజలను ఇబ్బం దులకు గురి చేస్తున్న వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. బాధితులు ఎవరైనా నిర్వహణ జిల్లా పోలీసులను సంప్రదించ వ చ్చని పోలీసులు అండగా ఉంటూ తగు చర్యలు చేప డతామని హామీ ఇచ్చారు.



## మహిళలు ధైర్యం, సాహసంతో ముందుకు సాగాలి

**మంచిర్యాల, 13, మార్చి ( ప్రజా జ్యోతి ):** హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డైరెక్టర్ (ఈ అండ్ ఎం) ఎం. తిరుమలరావు, ఈడి (కోల్ మూవ్‌మెంట్) అండ్ సీవీఓ బి. వెంకన్న జాదవ్ (ఐఆర్‌టీఎస్), జీఎం (కోఆర్డినేషన్) టి. శ్రీనివాస్ పాల్గొన్నారు. కార్యక్రమానికి ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం మహిళా ఉద్యోగినులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేస్తూ ప్రేరణాత్మక సందేశాన్ని అందించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, సమాజంలో మహిళలు ధైర్యం, సాహసంతో విపత్తులను ఎదుర్కొని ముందుకు సాగాలని సూచించారు. మహిళా సాధికారత కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం మహిళలు అంతరిక్ష రంగం నుంచి భూగర్భ గనుల వరకు అన్ని రంగాల్లో ప్రతిభను చాటుతూ విజయాలను సాధిస్తున్నారని అన్నారు. సింగరేణి సంస్థ మహిళలకు అన్ని విభాగాల్లో సమాన అవకాశాలు కల్పిస్తోందని, మహిళలు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని తమ వృత్తుల్లో మంచి పేరు సంపాదించాలని సూచించారు. అలాగే సింగరేణి నిర్వహించే అంతర్గత ఉద్యోగ నియామక పోటీ పరీక్షల్లో అర్హత సాధించి ఉన్నత స్థానాలను అధిరోహించి తదుపరి తరాలకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంస్థ మహిళా ఉద్యోగినులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలకు సాంస్కృతి కార్యక్రమాలు ఆటల పోటీలను నిర్వహించి పూల మొక్కలను ఇచ్చి, శాలువాలతో సన్మానం చేశారు.

## పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మార్చ్ 13, ( ప్రజాజ్యోతి ):** రేపటి నుంచి జరగబోయే పదవ తరగతి పరీక్షల నిర్వహణకు సంబంధించి జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ శుక్రవారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు సౌకర్యవంతమైన వాతావరణంలో పరీక్షలు రాసేందుకు అవసరమైన చర్యలు చేపట్టామని వివరించారు. పదవ తరగతి పరీక్షలను అత్యంత పకడ్బందీగా, పారదర్శకంగా పూర్తి చేస్తామని వెల్లడించారు. పదవ తరగతి పరీక్షలు రాయబోయే విద్యార్థులందరికీ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆల్ ది బెస్ట్ చెప్పారు. విద్యార్థులు ఎటువంటి భయాందోళనలకు గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలకు హాజరుకావాలని అన్నారు. విద్యార్థులంతా సమయానికి పరీక్ష కేంద్రాల్లోనికి చేరుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## పద్మశాలి సంఘ భవనానికి ప్రత్యేక నిధులు



**బోథ్, మార్చి 13 (ప్రజా జ్యోతి):** బోథ్ మండల కేంద్రంలోని పురాతన దేవాలయం అయినా భక్త మార్కండేయ ఆలయం నూతన ఆలయ నిర్మాణ పనులు జరుగుతున్న సందర్భంగా బోథ్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్ సందర్శించి బోథ్ పట్టణ పద్మశాలి సంఘ భవనం నిర్మాణ నిధుల గూర్చి అడగగా రెండు విడుతలు గా 10లక్షలు చొప్పున మంజూరు అయ్యేవిధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లుగా ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## పదవ తరగతి విద్యార్థులతో జూమ్ కాల్ ద్వారా మాట్లాడిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మార్చ్ 13 ,( ప్రజాజ్యోతి):** రేపటి నుంచి ప్రారంభమయ్యే పదవ తరగతి పరీక్షలు రాయనున్న పలువురు ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులతో, శుక్రవారం రాత్రి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ జూమ్ కాల్ ద్వారా మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ పిల్లలతో మాట్లాడుతూ, వారిలో మనోధైర్యం నింపారు. పరీక్షల గురించి ఎటువంటి భయం చెందనవసరంలేదన్నారు. ఆత్మస్థైర్యంతో, ప్రశాంతంగా పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించి, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు. పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కలిసి భోజనం చేస్తానని తెలిపారు.

